సేవ, ప్రేమ, ధ్యానం, సాక్షాత్కారం
దివ్య జీవన సంఘం

Pages - 60 - Rs. 10/-

# శివానంద భారతి


దివ్య జీవన ఆధ్యాత్మిక, సాంస్కృతిక మాసపత్రిక

ఆగష్టు : 2019 శ్రీ వికారి : శ్రావణం

సంపుటి : 17 సంచిక - 10




స్వామి శివానంద



స్వామి చిదానంద



స్వామి దేవానంద




స్వామి సత్యవ్రతానంద








శ్రీ కృష్ణాష్టమి
23-08-2019



శ్రీ అరవింద జయంతి
15-08-2019



వరలక్ష్మీ వ్రతం
09-08-2019


## ఏ.పి.డివైన్ లైఫ్ సొసైటి

శ్రీ శివానందాశ్రమం, పద్మారావునగర్, సికింద్రాబాద్, తెలంగాణ రాష్ట్రం

*Spiritual Monthly Magazine :* **SIVANANDA BHARATHI**

**స్వామి చిదానంద ఉషోదయ ఉపన్యాసాలు**

# (32) అంతరంగంలోనే పరమాత్మ



మనమందరం గురుదేవులు స్వామి శివానంద సరస్వతీ మహారాజ్ గారు ఇచ్చిన జ్ఞానాన్ని మననం చేసుకొందాం !

సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు వాటి వాటి సమయాల్లో అవి ప్రకాశిస్తూనే ఉన్నాయి. ఆ ప్రకాశం ఉన్నా మానవులు దీపాలు వెలిగించుకొంటూనే ఉన్నారు. మనలో ఒక చైతన్యముంది. అది మనస్సే. మానసిక చైతన్యమే. అది మనకు వెలుతురిచ్చే ఆంతరంగిక దైవమే.

నేనే బ్రహ్మం అనీ (అహం బ్రహ్మాస్మి) జ్ఞానం చైతన్యం, జ్ఞానం (ఎరుక) నీలోని చైతన్యమే కాదు ; విశ్వచైతన్యాన్ని గుర్తిస్తుంది. ఇదే నిజమైన జ్ఞానం.

పరబ్రహ్మమొక్కటే. అది సర్వాంతర్యామి ; కర్మములన్నిటికీ సాక్షి. అన్నిటి అంతరంగవ్యాపి. ఈ విషయం గీత చెబుతుంది. నేను సర్వభూత హృదయాల్లో నివసిస్తున్నాను అన్నారు గీతాచార్యులు. అందరిలో ఉన్న ఆ పరమాత్మకు నమస్కరించాలి ; సేవచేయడానికి అనుగ్రహించమని కోరాలి. సర్వప్రాణుల్లో నిన్నే చూడాలని కోరుకోవాలి. ఇలా గురుదేవులు చెప్పేవారు.

అహింస, సత్యం, బ్రహ్మతత్వం ఇవి మనిషిని మంచిమార్గాన నడిపించే సూత్రాలు. దైవం మనలో ఉన్నాడంటే అహింస పాటిస్తున్నామని అర్థం. ఆ దైవం నిత్యం–సత్యం; అందుకే సత్యమే శరణ్యం. బ్రహ్మచర్యం–నిగ్రహశక్తి ఉన్నవాడు సర్వాంతర్యామిని చూడగలుగుతున్నాడు.

దీనివల్ల సర్వభూతాల్లో అంతర్గతంగా పరమేశ్వరుడు ఉన్నాడనే సద్బుద్ధితో మనం మంచినే చేస్తాం. జీవులతో ప్రేమానుబంధం, తోటి మానవులతో అనురాగానుబంధం, ప్రకృతి పరిసరాలబంధం మరచితే మనలోని దివ్యతేజోరూపంగా ఉన్న ఆత్మజ్యోతిని మరచినట్లే అవుతుంది.

దైవం తేజస్వరూపుడనే జ్ఞానం–విశ్వాసం–ప్రేమలతో మనం ఆ భగవానుని చేతి పరికరాలమని భావించాలి. ఆధ్యాత్మిక ప్రపత్తితో పరిపూర్ణంగా జీవించాలి.

**సంగ్రహానుసరణ : ధర్మవీర**

# శివానంద భారతి

దివ్య జీవన ఆధ్యాత్మిక, సాంస్కృతిక మాసపత్రిక

**Sivananda Bharathi**
**Spiritual Monthly Magazine**

Vol. : 17 సంపుటి: 17
Edition : 10 సంచిక: 10
శ్రీ వికారి : శ్రావణం
ఆగష్టు – 2019
August - 2019

**బ్రహ్మాలీనులు పరమపూజ్యులు, శ్రీ స్వామి శివానంద, శ్రీ స్వామి చిదానంద, శ్రీ స్వామి దేవానంద ఆశీస్సులతో**

వ్యవస్థాపకులు :
**బ్రహ్మాలీన స్వామి సత్యవ్రతానంద**

సంపాదకులు :
**ఆచార్య కసిరెడ్డి**

సహ సంపాదకులు :
**తిప్పరాజు కొండల్‌రావు**

సంపాదక మండలి :
**బొప్పన అరుణాదేవి**
**జి. సుధీర్‌కుమార్**
**డా॥ భేరీ సునీత**
**మరీచిక**

**శివానంద భారతి చందా వివరాలు.**
సంవత్సరం చందా రూ. 100/–
శాశ్వత చందా రూ. 1100/–.
సంవత్సర చందా కన్నా ఎక్కువ పంపరాదు. శాశ్వత చందా, పత్రిక నడచినంత కాలం అని గ్రహించగలరు.

## విషయసూచిక

ఆత్మీయ భారతి – ఈ మాటలు నిత్యసత్యాలు –ఆశ్రమ కార్యవర్గం 4
సంపాదక భారతి – ఆలయాల్లో .. – ఆచార్య కసిరెడ్డి 5
హిందూ ధర్మ సమగ్ర స్వరూపం – స్వామి శివానంద 8
భావ పరిణతి – మానవ జీవితం – స్వామి సర్వవిదానంద 12
స్వామి చిదానంద... – తిప్పరాజు కొండల్‌రావు 15
శ్రావణంలో ... – ఆచార్య కసిరెడ్డి 21
బుద్ధ ...– సిలువేరు సుదర్శన్ 24
నామదేవ్ – అనువాదం – శ్రీవత్స 26
భజన భారతి – వి. గౌరయ్యాచార్యులు 30
ప్రార్థన భారతి – ఆచార్య కసిరెడ్డి 31
జీవుడా మేలుకో ! – బ్రహ్మాలీన శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి 32
మహాభారతాంతర్గత .. – శ్రీమతి హేమలతా బాలసుబ్రహ్మణ్యం 34
శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం – ఆచార్య కసిరెడ్డి 39
సతీపతుల చతుర సంభాషణ – ఆకుల రామయ్య 41
ధ్యాన శ్లోక .... – జమదగ్ని 42
**Children of God** - Sri Chidananda 45
**"Mahamahopadyaya"...** - Sivananda Muthuraman 49
ుత్సవాలు – ప్రయోజనాలు – ధర్మవీర 52
దైవప్రార్థన 54
వార్తా భారతి, విశేష భారతి 55–58

**ఆయా రచయితల అభిప్రాయాలు వారివే. ఆశ్రమ పత్రిక ఆలోచనా మాధ్యమం మాత్రమే.**

సేవించు, ప్రేమించు,
ధ్యానించు-సాక్షాత్కారం పొందు

**ధర్మం అంటే!**

**శ్లో॥ ధృతిః, క్షమా, దమో, అస్తేయం - శౌచమింద్రియ నిగ్రహః ।**
**ధీర్విద్యా సత్యమక్రోధో - దశకం ధర్మలక్షణమ్ ॥** (మనుస్మృతి)

తా॥ ధైర్యం, సహనం, నిగ్రహం, దొంగతనం చేయకుండడం, శుభ్రత, ఇంద్రియాదులకట్టడి, బుద్ధి, విద్యా, సత్యం, అక్రోధం ఈ పది ధర్మ లక్షణాలు.

**ధర్మపథం - భారతం**

**కం॥ ఒరులేయవి యొనరించిన - నరవర ! అప్రియము తన మనంబునకగు, తా**
**నొరులకు నవి సేయకునికి - పరాయణము పరమ ధర్మపథములకెల్లన్**

తా॥ ఇతరులు ఏది చేసినచో మన మనస్సునకు కష్టము కలుగునో, ఆ పని మనము ఇతరులకు చేయకూడదు. ధర్మమార్గములలో కెల్ల ఇదే గొప్పది. **- భారతం**

# ఈ మాటలు నిత్యసత్యాలు

**నీవు దైవాన్ని ప్రేమించిన దానికంటే దైవం నిన్ను ఎక్కువగా ప్రేమిస్తుంది !**

**అద్వైతమే సత్యము ; ద్వంద్వము సత్యము కానేరదు.**

ఈ రెండు సూక్తులు స్వామి కృష్ణానంద సరస్వతీ మహారాజ్ గారివి. ఈ రెండింటిని మనం విశ్లేషించుకోవాల్సి ఉంది.

దైవాన్ని ప్రేమించాలి ; దైవం ఎక్కడ ఉంది ? అంతటా ఉంది. అంతేగాక గీతాచార్యుల ప్రకారంగా అందరి హృదయాల్లో ఉంది. మనం ఏ రూపంలో అనుకొంటే ఆ రూపంలో దైవం కనిపిస్తుంది. ఏ రూపం అనుకోలేదు, అందరిలో ఉన్నాడనే భావన కలుగుతుంది. ఇక్కడ మనం స్వామి శివానందుల ఒక వాక్యం గుర్తుంచుకోవాలి.

మీరు దేవుణ్ణి చూశారా అని ఒక జిజ్ఞాసువు స్వామి నడిగాడు. దేవుడు తప్ప నాకింకేం కనిపించడం లేదు అన్నాడు స్వామి.

కాబట్టి దేవుణ్ణి ప్రేమించడమంటే జీవుణ్ణి ప్రేమించడమే అన్నది గుర్తుంచుకోవాలి. రెండో సూక్తి అద్వైతమే సత్యమంటున్నది. జీవుడూ దేవుడొక్కడే అన్నది సత్యమన్నమాట. స్వామి కృష్ణానంద సరస్వతీ వారి ఈ మాటలు నిత్యసత్యాలు. అవి జీవితంలో అన్వయించు కొందాం. సంతోషంగా జీవిద్దాం.

ధన్యవాదాలతో . . .

**శ్రీ శివానందాశ్రమం**
పద్మారావునగర్, సికింద్రాబాద్
01-08-2019

భవదీయ
**ఆశ్రమ కార్యవర్గం**
**శివానంద భారతి, సంపాదక మండలి**

## సంపాదక భారతి

# ఆలయాల్లో దొంగతనాలు ఇంకా ఎన్నాళ్ళు ?

నోచుకొన్నమ్మకు నోచుకొన్నంత ... అనే సామెత పాతది ; దోచుకొన్నోళ్లకు దోచుకొన్నంత అనే సామెత కొత్తది.

ఈ సామెతను అక్షరాలా అమలు చేస్తున్న దొంగలు దేవాలయాల మీద పడ్డారు. ఉభయ తెలుగురాష్ట్రాల్లో వరుసగా ఆలయాల్లో దొంగతనాలు జరిగాయి. అనామతు హుండీలను ఎత్తుకుపోయి, ఊరిబయట గుబురు చెట్లచాటున పగలగొట్టి భక్తులు భగవంతునికి సమర్పించినదంతా దోచుకొని పోయారు. ఈ సంపాదకీయం చదివే వరకు మరిన్ని వార్తలు మీరు వింటారేమో ! ఎందుకంటే ఈ ఆలయాల్లో గాని, ఆలయాల పరిసరాల్లో గానీ సి.సి. కెమెరాలు లేవు. సిసి కెమెరాలున్నా శతకోటి దరిద్రానికి అనంతకోటి ఉపాయాలన్నట్టు వాటిని మూసేసి, పీకేసి, పగలగొట్టి మరీ దోస్తున్నారు. దొంగలకు దేవుడు లేడు ; దయ్యం లేదు ; వారికి ధనమే ప్రధానం.

**ధనమూలమిదమ్ జగత్** – ధనమే అన్నిటికి మూలాధారం ; ఈ ప్రపంచం ధనంతోనే నడుస్తుంది. అని నమ్మేవారు ఇలా దోపిడీ చేస్తారు. కష్టపడి సంపాదించాలన్న జ్ఞానం లేనివారు దొంగతనాలు చేస్తారు. ఒకరి సొమ్ము ముట్టుకోవడం తప్పని పరిగణించని వారు ఇలా వ్యవహరిస్తారు. ఆర్థికంగా అవతలివారిని బలహీనులకు చేయాలనుకొనేవారు ఈ తప్పుడు పనులు చేస్తారు.

నిజంగా ధనవంతుడు కావడమెలా ! అని ఆలోచిస్తే దానికి తప్పకుండా స్వామి శివానంద సరస్వతీ మహారాజ్ వ్రాసిన ఆ గ్రంథం చదవాలి. ధనవంతుడు కావాలంటే, తనకు వచ్చిన – నచ్చిన పని చేయాలి ; ఆ పనిలో నైపుణ్యాన్ని సంపాదించి చేస్తే ఆదాయం మంచిగా వస్తుంది. మంచి పనివాడని పేరువస్తే ఆదాయం పెరుగుతుంది. అలా ధనవంతుడు కావచ్చు.

ధనవంతుడు కావాలంటే వ్యవసనాలకులోనుకారాదు. సప్తవ్యసనాలకు (స్త్రీ, మద్యం, వేట, జూదం, ధనవ్యయం, మాట పారుష్యం, దండ పారుష్యం) దూరంగా ఉండాలి. అప్పుడు సంపాదిస్తున్నది ఖర్చుకాదు ; ధనవంతుడు కావచ్చు.

**ఎప్పటికీ తరగని మూలధనం "మంచితనం"**

నీవు సుగుణవంతుడవు, మంచిశీల వంతుడువు, మంచి పేరుంది, తోటి వారికి తోడ్పడతావు ; పదిమంది నిన్ను మెచ్చు కొంటారు ; ఈ గుణాలన్నీ ఉన్న నిన్ను ఓ ధనవంతురాలైన అమ్మాయి ఇష్టపడి పెళ్ళి చేసుకొంటుంది. అలా కూడా నీవు ధనవంతుడవు కావచ్చు అంటారు స్వామి శివానందజి.

ఇవన్నీ ఆలయాల్లో దొంగతనాలు చేసే దొంగలకు చెప్పాలి. గురుబోధ చేయాలి. ఎవరు చెప్పాలి ! ఎవరు చేయాలి !

ఆయా మఠ, మందిర, ఆశ్రమాలు నడిపిస్తున్న గురువుల వారు చెప్పాలి. తల్లిదండ్రులు చిన్నప్పటి నుండే మంచి బోధించాలి. పాఠశాలలో పంతుళ్ళు చెప్పాలి. ఎవరి బాధ్యత వారు నిర్వర్తిస్తే మనిషి దొంగగా మారడు.

విచిత్రమేమంటే తిరుపతిలోని ఒక ఆలయంలో దొంగతనం జరిగింది. దేవునికి వెనుక వైపున ఉన్న బంగారు మకరతోరణాన్ని దొంగలు కత్తిరించికొనిపోయారు. ఆ బంగారు రేకును అమ్ముతుంటే పట్టువడ్డారు. పోలీసులు ఆ ముగ్గురిని (వయస్సు 22, 26 ఏళ్లు) కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టులో వారు తమను దేవుడే దొంగతనం చేయుమన్నాడని చెప్పారు.

మీరు ముగ్గుర ఆకలితో నకనకలాడుతున్నారు. నా వెనుక బంగారు మకర తోరణముంది. అది కత్తిరించుకొనిపోండి అన్నాడు. అంత తీసుకొని పోవాలనుకొన్నాం ! కాని దేవుడు కొంతే తీసుకొమ్మన్నాడని కొంతే తీసుకొన్నాం అన్నారు.

మెజిస్ట్రేటు వాళ్లకు వారమో పదిరోజులో శిక్ష విధించాడనుకోండి ! అది వేరే విషయం.

దొంగతనం వాళ్లే చేశారు. కాని వాళ్లలాయర్ పలుకుమన్నట్లు పలికారు. దొంగలందరు ఇట్లాగే పలుకుతారని కాదు. న్యాయవాది కూడా దొంగలదిక్కే.

సిసి కెమెరాల ఆధారంగా పోలీసులు అక్కడక్కడ దొంగలను పట్టుకొంటూనే ఉన్నారు. చితక బాది వాళ్లనోట నిజం కక్కిస్తూనే ఉన్నారు. దేవుడు దయామయుడు అలా అనడం సహజం అని అందరంటారు. పాపాలన్నీ దేవుడే చేయుమన్నాడని తప్పుచేసిన ప్రతి ఒక్కడు ఈ విధంగానే అనడం మొదలెడితే ప్రపంచంలో ఇక దైవాలుండరు ! అన్నీ దయ్యాలే ఉంటాయి ! మనిషే దయ్యమవుతాడు. ఒక దయ్యం మరో దయ్యాన్ని పీక్కుతింటుంది. దేవుని సొమ్ము దోచుకోవడం, తినడం, తాగడం, విలాసాలకు వాడుకోవడం మహాపాపం అని మనిషి గుర్తించాలి. ఒక కాశీం, ఒక ఘోరి, ఒక గజనీ, ఒక నాదిర్షా ఈ దేశ

**సంఘాన్ని మార్చాలనుకుంటే ముందుగా నువ్వు మారాలి**

దేవాలయాలతో పాటు సంపదలనూ కొల్లగొట్టారు. బ్రిటిషువాడు ముడి సరుకులు కూడా దోచుకపోయాడు. ఈ జిహాదీ, క్రూసేడుల క్రూర జంతువులు మనుషుల్ని కూడా ఎత్తుకుపోయినై. వారిని బానిసలుగా వాడుకొన్నాయి. ఆ సంప్రదాయం ఇక్కడ కొన్ని దొంగల మతాలు కొనసాగించినై. ఇప్పుడు చిల్లర దొంగలు దేవీ దేవతల సొమ్ములనూ, పళ్లాలను, ఘంటలనూ, మంగళహారతులనూ దోచుకుంటున్నారు. హుండీలు పగలగొట్టి ఎత్తుకపోతున్నారు.

దేవీ దేవతలకు ఈ ధనంగానీ సొమ్ముగానీ ప్రజలిచ్చింది. అది మళ్లీ ప్రజల కల్యాణానికి– సంక్షేమానికే వాడతారు. అన్నం పెడతారు ; వైద్యం చేయిస్తారు ; మంచి నీళ్ళిస్తారు ; లడ్డూ ప్రసాదాలు పెడతారు ; వస్త్రాలిస్తారు ; రోడ్లూ పరిసరాల పరిశుభ్రతకు పయోగిస్తారు. విద్యాలయాల్లోని పేద విద్యార్థుల చదువులకు సహకరిస్తారు. కంటివైద్యం – ఒంటివైద్యం ఇదీ అదీ అనక అన్నీ చేయిస్తారు. వికలాంగులకు కావలసిన పరికరాలిస్తారు.

కలిగయుదైవం శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఇవన్నీ జరుగుతున్నాయి. ప్రతిదైవం పేరిట ఆయా దేవాలయాలకున్న వనరులను బట్టి నరునిలోన నారాయణునికి సేవలందిస్తూనే ఉన్నారు. అలా సేవలందించుమని దేవుడే చెబుతున్నాడు.

మన దేవాలయం మానవతావికాస కేంద్రంగా విరాజిల్లుతున్నది, వికసిస్తున్నది. ఇటువంటి ఇంత మంచి వాతావరనాన్ని చెడగొట్టకండి అని బోధిద్దాం ! దొంగలను బుద్ధి మార్చుకొని దొరలు కండని ప్రబోధిద్దాం !

దేవాలయాల ధర్మాధికారుల్లోనే గుడినీ గుడిలో ఉన్న లింగాన్ని మింగేసే వారున్నారు, ఈ చిల్లర దొంగలెంత అని ఎవరైనా అనవచ్చును. అనవచ్చునేంటి ! అంటున్నారు కూడా.

యథారాజ తథా ప్రజా ! అంటే అంతా కుళ్లిపోయేట్టు చేస్తే మనం ఈ జీవత్వం నుండి దివ్యత్వానికి పోగలమా ! పశుజీవనం నుండి దివ్యజీవనంలోకి అడుగు పెట్టుగలమా!

దొంగలనూ, దొరల్లో ఉన్న దొంగలను అందరినీ మార్చి దివ్యమానవులనుగా తీర్చి దిద్దేశక్తి మన దార్శనిక గురువులకున్నది. గీతాది సద్గ్రంథాలకున్నది. ఆ మార్గమే మనం ప్రపంచానికి చూపిద్దాం. ఈ ధాత్రిని దివ్యధామంగా మార్చుకొందాం !!

**– ఆచార్య కసిరెడ్డి**

**98669 56250**

**కసురుతూ మాట్లాడకు – విసుగుతో పనిచేయకు**

# హిందూ ధర్మ సమగ్ర స్వరూపం
# (ALL ABOUT HINDUISM)

## ఎనిమిదో అధ్యాయం
## హిందూయోగం - నాలుగు మార్గాలు

*(గత సంచిక తరువాయి)*

**- శ్రీ స్వామి శివానంద**

హిందూధర్మంలో భగవత్సాక్షాత్కార సాధనకు ముఖ్యమైన నాలుగు ఆధ్యాత్మిక మార్గాలున్నాయి. అవి - 1) కర్మయోగం, 2) భక్తియోగం, 3) రాజయోగం, 4) జ్ఞానయోగం. ఔత్సాహిక స్వభావంతో కర్మలపట్ల ఆసక్తి వున్నవాళ్ళకి కర్మయోగం, భక్తితత్పరులకు భక్తియోగం, నిగూఢమనస్తత్వం వున్న వాళ్ళకు రాజయోగం, విశిష్ట జ్ఞానం, ఆధ్యాత్మిక, తాత్త్వికస్వభావం, వివేకవిచారణాసక్తి వున్నవారికి జ్ఞానయోగం చాలా అనుకూలమైనవి.

మంత్రయోగం, లయయోగం, లేదా కుండలినీ యోగం, లాంబికయోగం, హఠయోగం - ఇవి వ్యవహారంలో వున్న ఇతరయోగాలు. యోగం అంటే 'కలయిక' అని అర్థం. ఈ సందర్భంలో భగవంతుడితో కలయిక అని అర్థం. యోగాభ్యాసంవల్ల భగవంతుడితో ఐక్యత ఏర్పడుతుంది. ఆరంభించే పద్ధతి ఏదైనా చేరవలసిన గమ్యం ఒక్కటే.

నిస్స్వార్థసేవావిధానమే కర్మయోగం. నిస్స్వార్థ సేవకుడిని కర్మయోగి అంటారు. భగవంతుడిపట్ల ప్రత్యేకభక్తి కలిగి వుండే మార్గమే భక్తియోగం. ప్రేమ, భక్తి ద్వారా భగవంతుడితో ఐక్యత సాధించే భక్తుణ్ణి భక్తియోగి అంటారు. స్వయంనియంత్రణా మార్గమే రాజయోగం. స్వయంనియంత్రణ లాంటి నిగూఢసాధన ద్వారా భగవంతుణ్ణి చేరే సాధకుడిని రాజయోగి అంటారు. తాత్త్వికచింతన ద్వారా, విచారణ ద్వారా పరమాత్మలో ఐక్యం సాధించాలనే కోరిక వున్న సాధకుడిని జ్ఞానయోగి అంటారు.

**ఆశయం స్పష్టంగా ఉంటే విజయం తప్పక వరిస్తుంది**

# కర్మయోగం

## కర్తవ్యం కొరకే కర్తవ్యం

కర్మయోగం ఓ కర్మమార్గం. అదొక నిస్వార్థసేవాపథం. నిస్వార్థసేవ ద్వారా భగవంతుడి దరికి చేర్చే మార్గం. కర్మఫలాలను త్యజించే యోగం. ఎలాంటి బంధం లేకుండా కర్మ కొరకు మాత్రమే కర్మను ఎలా ఆచరించాలో, మనలోని శక్తిని సంపూర్ణంగా ఎలా వినియోగించుకోవాలో కర్మయోగం నేర్పుతుంది. "కర్తవ్యం కోసమే కర్తవ్యం" అనేది కర్మయోగి సిద్ధాంతం. కర్మయోగాభ్యాసకులకు కర్మే ఆరాధన. కర్మ యోగి తన కర్మఫలాలను భగవంతుడికి అర్పణ చేస్తాడు కనుక కర్మలు అతణ్ణి బంధించవు. "యోగః కర్మసుకౌశలం" – కర్మాచరణలో కౌశల్యమే కర్మ యోగం.

సాధారణంగా ప్రతి కర్మ ఒక ప్రయోజనాన్ని, ఫలితాన్ని అందిస్తుంది. సుఖం లేదా దుఃఖం కావచ్చు. ప్రతి కర్మ, సంసారంతో బంధం కలుగజేసి ఎన్నో జన్మలకు కారణభూతమవుతుంది. ఇదే నిశ్చయమైన కర్మ సిద్ధాంతం. అయితే, కర్మయోగాన్ని అభ్యసించడం ద్వారా కర్మఫలాలను నిర్మూలించగలం. అప్పుడు కర్మ నిష్ఫలం అవుతుంది. అదే కర్మను, యోగసాధన ద్వారా సరైన మనోభావనతో, సరైన ఉత్సాహంతో, సరైన సంకల్పంతో, ఎలాంటి బంధం లేకుండా, ఫలాపేక్ష లేకుండా, జయాపజయాలలో సమత్వభావం (సమత్వం యోగ ఉచ్యతే) వుండి ఆచరిస్తే, అది బంధాన్ని కలిగించదు. అంతేకాకుండా, హృదయాన్ని నిర్మలం చేసి దివ్యప్రకాశం ద్వారా, జ్ఞానోదయం కలిగించి మోక్షప్రాప్తికి సహకరిస్తుంది.

కర్మయోగఅభ్యాసానికి కఠోరమైన నైతికక్రమశిక్షణ, ఇంద్రియనిగ్రహం అనివార్యం. బ్రహ్మచర్యపాలన అత్యావశకం. సహనం, సర్దుబాటుతనం, దయ, కరుణ, సమదృష్టి, సమతుల్యమైన మనస్సు, విశ్వప్రేమ, క్షమ, పట్టుదల, అణకువ, దాతృత్వం, ఔన్నత్యం, ఆత్మనిగ్రహం, క్రోధనిగ్రహం, అహింస, సత్యసంధత, మితమైన ఆహార పానీయాలు, మితమైననిద్ర, ఓర్పు, సాధారణజీవితం లాంటి సద్గుణాలను అలవర్చు కోవడం చాలా అవసరం.

ప్రతి వ్యక్తి వర్ణ, ఆశ్రమ, కుల, స్థల, జీవన దశల కనుగుణంగా తన ధర్మాలను, కర్తవ్యాలను నిర్వర్తించాలి. ఇతర పనుల కొరకు తన స్వధర్మాన్ని, స్వకర్మను వదలుకోవడం లాభదాయకం కాదు.

**మనస్సు నిర్మలంగా (నిర్ మలినంగా) వుండుటమే శాంతి**

కొందరు వ్యక్తులు కర్మయోగాన్ని తక్కువ యోగంగా భావిస్తారు. నీళ్ళు మోయడం, ప్లేట్లు కడగడం, పేదలకు అన్నం పెట్టడం, ఇల్లు చిమ్మడం లాంటి పనులు నీచమైన పనులుగా భావిస్తారు. ఇదొక గొప్ప అపరాధం. వారు కర్మయోగ విధానం, దాని ఔన్నత్యం అర్థం చేసుకోలేదు. త్రిలోకాధిపతి ఐన శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి రథ సారథిగా పనిచేశాడు, గోపాలకుడిగా, పశులకాపరిగా కూడా పనిచేశాడు.

# భక్తియోగం

## ప్రేమ కొరకే ప్రేమ

భగవంతుడి పట్ల గాఢమైన ప్రేమే భక్తి. భక్తియోగం ఒక భక్తిమార్గం. "ప్రేమ కొరకే ప్రేమ" అన్నదే భక్తియోగ సిద్ధాంతం. మూర్తీభవించిన ప్రేమే భగవంతుడు. భగవంతుణ్ణి ప్రేమిస్తూ భగవంతుణ్ణి పొందాలి. సర్వాన్ని తనలో ఇముడ్చుకొనే దాంపత్య జీవితంలోని ఆకర్షణ, ప్రేమ లాంటి అకుంఠితభక్తి ద్వారానే భగవదనుభూతి పొందగలం. భగవంతుడిపట్ల ప్రేమను క్రమక్రమంగా అభివృద్ధి పరచుకోవాలి.

భగవంతుణ్ణి ప్రేమించే వారికి కోరికలు, కష్టాలు వుండవు. అతడు ఏ ప్రాణిని, వస్తువును ద్వేషించడు. ఇంద్రియసుఖాలపట్ల ఆకర్షితుడు కాడు. అందరినీ తన ప్రేమ కౌగిలిలో బంధిస్తాడు. కామం, తృష్ణ, ప్రేమకు బద్ధశత్రువులు. నీ మనస్సులో ఇంద్రియ వస్తుజాలంపట్ల రేఖామాత్రంగా కోరికవున్నా, భగవంతుడిపట్ల ప్రేమ కలుగదు.

ఎలాంటి వ్యతిరేకభావం లేకుండా, సంపూర్ణంగా భగవంతుడికి సమర్పణ చేసుకోవడమే ఆత్మనివేదన. నవవిధభక్తిమార్గాలలో ఆత్మనివేదన చివరిసోపానం. ఆత్మ నివేదనే ప్రపత్తి, శరణాగతి ప్రపత్తి ద్వారా భక్తుడు భగవంతునిలో ఐక్యం అవుతాడు. అతడికి దైవానుగ్రహం కలుగుతుంది.

భగవంతుడి పట్ల ప్రేమను, అతడి సన్నిధిలో కలిగే పారవశ్యాన్ని పదాలలో వర్ణించడం అసాధ్యం. తాను తిన్న ఆహారం రుచిని వర్ణించలేని మూగవాని పరిస్థితి లాంటిదే ఈ స్థితి. ఏ కొందరికో మాత్రమే దీని అనుభవం కలుగుతుంది. ఒక్కసారి భగవంతుడి ప్రేమను అనుభవించిన వ్యక్తి నిరంతరం దాని గురించే ఆలోచిస్తూ, దాన్నే చూస్తాడు, దాన్నే వింటాడు, దాని గురించే మాట్లాడుతాడు.

ఆధ్యాత్మికశాస్త్రాలలో ప్రధానమైనది భక్తి. భగవంతుడిపట్ల ప్రేమవున్న వ్యక్తి అతి సంపన్నుడు, భాగ్యశాలి, భగవంతుడి పట్ల భక్తిలేని స్థితి కన్నా దౌర్భాగ్యపుస్థితి మరోటి వుండదు.

**సంతోషంతో ప్రతిపని చేసేవారికి కష్టసాధ్యం ఏమీలేదు**

భగవంతుడిపట్ల భక్తుడికిగల భక్తిమార్గంకన్నా ఉన్నతమైన మార్గం మరోటి లేదు. భగవంతుడినామం, అతడి లక్షణాలు, అతడి లీలలు సర్వదా జ్ఞాపకముంచుకోదగ్గ ముఖ్యవిషయాలు. భగవంతుడి పాదపద్మాలే ధ్యానానికి అనువైన పవిత్రవిషయాలు. భక్తుడు దివ్యమైనప్రేమామృతాన్ని ఆస్వాదిస్తాడు.

భక్తులమధ్య జాతి, కుల, వర్ణ, మత, ధర్మ భేదాలు వుండవు. భగవంతుడికి ఈ అంశాలతో సంబంధం లేదు. 'అతడు' భక్తుల హృదయంలోని స్వచ్ఛతనే చూస్తాడు. ఎవరైనాసరే భగవద్భక్తులు కావచ్చు. అస్పృశ్యుడైన నందుడు, చర్మంతో చెప్పులు కుట్టే రాయ్‌దాస్, ఆటవికుడైన కన్నప్ప, మంగలి అయిన సేనుడు, చేనేత వృత్తి చేసే మహామ్మదీయుడు కబీర్, భిల్లజాతి స్త్రీ శబరి – వీరంతా గొప్ప భగవద్భక్తులు, మహాత్ములు. తన నోటితో నీరు తెచ్చి లింగానికి అభిషేకం చేసి, అడవిపంది మాంసాన్ని నైవేద్యం పెట్టిన నిరక్షరాస్యుడైన ఆటవికుడు కన్నప్ప భక్తుల్లో అగ్రగణ్యుడు. దక్షిణ భారతదేశంలో వైష్ణవఆళ్వార్లు, శైవనాయనార్లు సమాజంలోని వివిధస్థాయిల నుంచి వచ్చిన భక్తులే.

# రాజయోగం

## మానసిక క్రమ శిక్షణ

ఆత్మనిగ్రహం ద్వారా, మనోనియంత్రణ ద్వారా భగవంతుణ్ణి చేరే మార్గమే రాజయోగం. ఆత్మనిగ్రహం, మనోనిగ్రహం, ఇంద్రియనిగ్రహం ద్వారా మనోవృత్తులను, ఆలోచనాతరంగాలను నియంత్రించి, ధారణను ఎలా అలవర్చుకోవాలో, భగవంతుడి సాన్నిధ్యాన్ని ఎలా సాధించాలో తెలిపే యోగమే రాజయోగం. హఠయోగంలో శారీరక క్రమశిక్షణ వుంటే రాజయోగంలో మానసిక క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇచ్చారు.

# అష్టాంగయోగం

యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి – ఇవే రాజయోగంలో ఎనిమిది ప్రధానమైన అంగాలు. యమ నియమాలు హృదయాన్ని శుద్ధపరిచి నైతికక్రమశిక్షణను ప్రతిపాదిస్తాయి. యమం అంటే అహింస, సత్యం, బ్రహ్మ చర్యం, అస్తేయం (దొంగిలించక పోవడం), అపరిగ్రహం (భోగాలకు కారణమైన బహుమతులను స్వీకరించకపోవడం).

*(సశేషం)*

**నూరు మాటలు చెప్పటం కంటే ఒకటి చేసి చూపటం మేలు**

# భావ పరిణతి

## కర్మపరంగా యోగము

మూలం : స్వామి దయానంద సరస్వతి

సేకరణ : స్వామి సర్వవిదానంద

*(గత సంచిక తరువాయి)*

## ధర్మము వ్యక్తి గతమా ?

ఈ రోజుల్లో ధర్మం పూర్తిగా వ్యక్తిపరమైనదని, వారి వారి స్వంత అభిప్రాయాలను బట్టి ఉంటుందని కొట్టివేసేతత్త్వం అలవడుతున్నది. కానీ అది సరియేనా ?

నీవొక పుష్పాన్నో, ఫలాన్నో ఇష్టపడ్డావనుకో, అది పూర్తిగా వ్యక్తిగతమవుతుంది. జనులకు వారి వారి అభిరుచులున్నాయి. ఒకరిష్టపడింది మరొకరిష్టపడక పోవచ్చు. ఒక ప్రదేశంలో నివసించే ఒక జన సమూహం కొన్ని సాధారణ విలువలేర్పరుచు కుంటే అది వారి సంస్కృతి అవుతుంది. గుజరాత్‌లోని ప్రజలు ఒక రకమైన వంటకాలు, ఇష్టపడితే ఒరిస్సాలోని ప్రజలు పూర్తిగా భిన్న వంటకాలిష్టపడవచ్చు. గుజరాతీవారు వంటల్లో వేరుశనగ నూనె వాడితే, ఒరిస్సా వారు నువ్వుల నూనె వాడతారు. ఒక రాష్ట్రానికి చెందిన వ్యక్తి మరో రాష్ట్రానికి చెందిన వ్యక్తి ఇష్టపడేవి, ఇష్టపడక పోవచ్చు. ఇటు అటు కూడా కావచ్చు. ఆ విషయంలో తప్పొప్పులనేవి లేవు. ప్రజలు భిన్నము. వారి అభిరుచులు భిన్నము. ఆ భిన్నత్వం కూడా రమణీయమే. కానీ ధర్మమనేది వారి వారి అభిరుచుల కనుగుణంగా ఉంటుందా ?

మరొకరిచే శారీరకంగా గాని మానసికంగా గానీ దెబ్బతినటం నీకిష్టమేనా అంటే లేదనే నీ సమాధానముంటుందని ఖచ్చితంగా నాకు తెలుసు. ఈ ప్రశ్నను అండమానులో నివసించే ఒక తెగకు చెందిన వాని నడిగినా సమాధానమిదే ఉంటుంది. వెయ్యి సంవత్సరాల పూర్వం ఈ ప్రశ్న నడిగినా ఎవరైనా ఇదే సమాధానం చెప్పే వారు. ఎందుకంటే దెబ్బతినటమేవరికీ ఇష్టముండదు. నీకెవరైనా అసత్యం చెప్పటమిష్టమేనా ? అసత్యవాది కూడా తనకితరులసత్యం చెప్పట మిష్టపడదు. నిన్నెవరైనా దగా చేయటమిష్టమేనా ? దొంగ కూడ తననితరులు దగా చేయడమిష్టపడదు. మరొకడు నిన్ను ద్వేషిస్తే నీకిష్టమేనా ? మరొకరి క్రోధానికి, అసూయకి గురికావటం నీకిష్టమేనా ఈ ప్రశ్నలన్నిటికి సమాధానమొకటే ఉంటుంది – 'లేదు' అని, వేరే సమాధానముండదు.

**కోట్లకు అధిపతులైనను - ఒక్క నిముషం ఆయుష్షును కొనలేరు**

మరొకటడుగుతాను. నీవవసరంలో ఉన్నప్పుడు ఇతరులు తమకున్నవి నీతో పంచుకోవాలని కోరుకుంటావా ? ఇతరులు నీతో స్నేహభావంతోనూ సానుభూతితోనూ, అవగాహనతోనూ, సఖ్యభావంతోనూ మెలగాలని కోరుకుంటావా ? అవుననే సమాధానముంటుంది. అది తప్ప వేరే సమాధానముండదు.

ఇతరులు నీతో ఒక విధంగా ప్రవర్తించాలని ఆశించినపుడు ఇతరులు నీవే విధంగా ప్రవర్తించాలనాశిస్తారు. నీ చేత దెబ్బతినాలని కోరుకుంటారనుకుంటావా ? ఆలోచించి అర్థంచేసుకో. ఇతరులు కూడా నీవు వారిని గాయపరచటం అసత్యం చెప్పటం, ద్వేషించటం ఇష్టపడరని నీకు ఖచ్చితంగా తెలుసు.

తమ పట్ల ఇతరులేవిధంగా ప్రవర్తించాలన్న విషయంలో ప్రతివారూ ఎంతో న్యాయబద్ధులు, నీతిమంతులే. దోమ కూడా తమకు హానిచేయకూడదని ప్రతి వారాశిస్తారు. లోకం తననెలా చూడాలి, తనతో ఎలా వ్యవహరించాలన్నది ప్రతి ఒకరికి స్పష్టంగా తెలుసు. లోకం కూడా తననుండేమాశిస్తున్నదన్న విషయం అంత స్పష్టంగానూ తెలుసు. ఎవరికి తెలియదీ విషయం ? తమ తమ ఆస్తులు మరొకరు దొంగిలించాలని లోకంలో ఏ ఒక్కరు ఆశించరని ప్రతి దొంగకి తెలుసు. తనకీ విషయం తెలియదని ఏ దొంగ అనలేడు. లేకపోతే చీకటి నడ్డం పెట్టుకుని రాత్రులందే ఎందుకు దొంగతనానికెళ్ళాలి ? పట్టపగ లెవరింటిలోనైనా ప్రవేశించవచ్చు. వస్తువుల నెత్తుకొని దర్జాగా నడిచివెళ్ళిపోవచ్చు. కానీ అది జరగదు. అంటే దానర్థం జనులెవరూ తమ ఆస్తులను మరొకరు దాచుకోవాలనాశించిరని దొంగకు తెలుసు.

నియమాలు, నిబంధనలు వ్యక్తిగతమైనవి కావనే విషయమే ఇది నిరూపిస్తున్నది. అవి సార్వజనీనమైనవి కనుక, అందరికి తెలుసు. నియమనిబంధనలు ఒక విద్యా విధానము ద్వారా నేర్చుకోవలసిన అవసరముండి ఉంటే సమాజంలో ఈ విద్య నేర్చుకునే అవకాశం లేని కొంతమంది దురదృష్టవంతులుండే వారు. అటువంటిప్పుడు తాము దెబ్బతినటం. తమ వస్తువుల దొంగతనం జరగటం, తమని మరొకరు అవహేళన చేయటం ఇష్టపడేవారు సమాజంలో కొంతమందుండే వారు. తమ పట్ల ఎవరైనా ఈర్ష్య క్రోధములు చూపిస్తే ఇష్టపడేవారు మరికొంతమందుంటారు. కానీ ఎవరిలోనూ ఇది చూడము. వారు చదువుకున్న వారు కావచ్చు కాకపోవచ్చు.

## ధర్మము సార్వజనిక నియతి

రాతియుగపు నాటి అలవాట్లు ఇంకా కలిగిఉన్న కొన్ని తెగవారు అండమాను దీవుల్లో నివసిస్తున్నారనుకుందాం. నీవక్కడికి వెళ్ళి వాళ్ళ వస్తువుల్ని దొంగిలించే ప్రయత్నం చేయి – ఫలితం నీకే తెలుస్తుంది.. రివ్వు రివ్వున నీపై బాణాలు దూసుకువస్తాయి. ప్రపంచంలో ఏ ప్రదేశానికైనా వెళ్ళు, ఏ మారుమూలకైనా వెళ్లు – నీకీ విధంగానే కనపడుతుంది –

**ఆదాయానికి మించిన ఖర్చు అప్పు చేయిస్తుంది**

గాయపడటంగానీ, తనకెవరైనా అసత్యం చెప్పటం కాని, దగా, మోసపడటం ఎవరికీ ఇష్టముండదు. ఇతరులు తన నెలాచూడాలన్నది ప్రతివారికి తెలుసు. క్రిందపడితే దెబ్బతగలుతుందని, కనుక క్రింద పడగూడదని ఎవరూ బోధించకుండానే కోతులకెలా తెలుసో, తగు విధంగా వెల చెల్లించకుండా ఈ నియతికి విరుద్ధంగా తాను వెళ్ళలేనని అతడికి తెలుసు. సాధారణ ప్రజ్ఞ మనందరికి ఉన్నది. ఈ నియతి గురించి అది తెలియజేస్తుంది. ఈ నియతి గురించిన సాధారణ ప్రజ్ఞ మనందరికి ఉన్నది. సృష్టిలోని ఇతర నియతుల లాంటిదే ఇదీను.

ఈ విశాల విశ్వంలో అనేక నియమాలున్నవి. వాటి మూలంగానే జగత్తు సాగిపోతున్నది. నా భౌతికకాయంలో కూడా అన్నిరంగాల్లోని విజ్ఞానములు ఉన్నవి. ఈ శరీరంలో రసాయనిక శాస్త్రమున్నది. వృక్షసాయనశాస్త్రం, పశురసాయనశాస్త్రం విద్యుత్ రసాయనశాస్త్రం సాంకేతిక పరిజ్ఞానం మొదలైన వెన్నో ఉన్నవి. ఎముక విరిగినప్పుడు, లోహపు ముక్కలను కలిపినట్లుగానే, బోల్టులు నట్టులతో విరగిన ఎముకలను కలిపి కడుతున్నారు. అలా చేయడం సాధ్యం కనుక వారా విధంగా చేయగలుగుతున్నారు. ఎందుకు సాధ్యమవుతుంది ? ఎందుకంటే అందుకు కావలసిన పరిజ్ఞానమున్నది గనుక, శరీరమొక నిర్ణీత విధంగా, కొన్ని నియమాల కనుగుణంగా పనిచేస్తుంది గనుక. కాబట్టి ఒక విద్యావిధానమంటే, ముందే ఏర్పడి పనిచేస్తున్న కొన్ని నియమాల యొక్క అవగాహనయే. మనం నియతి అనేది దానినే. అందుచేత అనియతి కూడా అవకాశమెప్పుడూ ఉన్నది ఒకటి మంచి, ఒప్పు అయినప్పుడే మరొకటి చెడ, తప్పుకాగలదు. మనకున్న సాధారణ ప్రజ్ఞతో దీని నర్థం చేసుకోగలం. దాన్ని నైతిక నియతి అనంటాను నేను. ఇతరుల నుండి నీవేమాసిస్తున్నావో నీకు తెలుసు. అదేవిధంగా ఇతరులు నీనుండేమాశిస్తున్నారో కూడా నీకు తెలుసు. కనుక ఈ నియతి గురించి తెలియదని నీవనలేవు. దీనినే మనం విశ్వజనీయ నియతి అనంటాము. ఆయా పరిస్థితుల కనుగుణంగా దాన్ని మనం వివరిస్తుంటాము. కాబట్టి నీ అవగాహన, నీ విచక్షణా జ్ఞానం ఇక్కడ పనిచేస్తాయి. ఎందుకంటే ఒక నియతిని వివరించి అన్వయించి చెప్పాలంటే సాధారణ జ్ఞానం కంటే ఎంతో అధికమైన ప్రజ్ఞ కావాలి. ఒక నియమాన్నర్థం చేసుకోవటంవేరు. ఆ నియమాన్ని వివరించి అన్వయించి చెప్పాలంటే అంతకన్నా అధికమైన పరిజ్ఞానం కావాలి. ఎంతో ఆలోచించాల్సి ఉంటుంది. ధర్మవిరుద్ధం గాకుండా హృదయానికి హత్తుకునేటట్లు, స్ఫూర్తినిచ్చి ముందుకు నడిపించే విధంగా ఈ నైతిక నియతిని వివరించి అన్వయించిన అనేకానేక ఘట్టాలను రామాయణ మహాభారతాలు మన కందించాయి. కానీ మరొకరి బోధ అవసరం లేకుండా నీకై నీవు గ్రహించే నియతి అంటూ ఒకటున్నదని మొదట నీవు తెలుసుకోవాలి. ***(సశేషం)***

**నిర్భయతకు ఆధారం - సత్యత**

# స్వామి చిదానంద - ఓ కర్మయోగి, జీవన్ముక్తులు

**(ఆగష్టు 28, స్వామి వారి ఆరాధనా దినోత్సవం)**

**- తిప్పరాజు కొండల్‌రావ్**

ప్రశాంతమైన మంగళూరు పట్టణంలో ధార్మిక, సాంప్రదాయక కుటుంబంలో శ్రీ శ్రీనివాసరావు, శ్రీమతి సరోజిని దంపతులకు 24 సెప్టెంబర్ 1916లో ఓ మగ శిశువు జన్మనెత్తారు. శ్రీధర్‌రావు అనే నామం బడసిన ఆ పసివాణ్ణి 'సిద్ధ' అని పిలిచేవారు. జ్యోతిషులు ఆ పసివాని జాతకం వ్రాసి ఈ బాలుడు పెరిగిన తర్వాత సిద్ధపురుషుడౌతాడని, ఇతడు జీవన్ముక్తుడు' అని జోస్యం చెప్పారు. తర్వాతి కాలంలో ఈ జోస్యం నిజమయ్యింది.

చిన్న తనం నుండే 'నేను ఋషిగా మారుతాను' అనే శ్రీధరుడు ధార్మిక, ఆధ్యాత్మిక జీవితంవైపు మొగ్గుచూపుతూ భక్తి ప్రపత్తులతో భగవదారాధన జీవనం గడిపే మాతృమూర్తిని అలరింపచేసేవాడు. వారి కుంటుంబానికి ఆప్తులైన అనంతయ్యగారు రామాయణ, మహా భారత కథలను, యోగుల జీవితాల గురించి తరచుగా శ్రీధరునికి వినిపించేవారు. దాని ప్రభాంవల్ల తాను హిమాలయాలలోని గుహల్లో తపస్సు చేస్తూ, తాను ఆర్జించిన ధార్మిక, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని నలుగురికీ పంచాలనేదే తన జీవనలక్ష్యం అని తన స్నేహితులతో చెప్పేవారు.

మంగుళూరులో స్కూల్ విద్యాభ్యాసంచేసి మద్రాసులో లయోలా కాలేజీలో డిగ్రీ పూర్తి చేశారు. విద్యార్థి జీవితం గడుపుతున్నా తన ఆధ్యాత్మిక లక్ష్యం నిరంతరం అతని మనసులో మెదిలేది. శ్రీరామదాసుగారి 'భగవదన్వేషణ' అన్న పుస్తకం, స్వామి శివానంద రచించిన 'మైండ్ ఇట్స్ మిస్టరీస్ అండ్ కంట్రోల్' అన్న పుస్తకాలను చదివి ఎంతో ప్రభావితుడయ్యాడు. 1943వ సంవత్సరంలో ఇల్లు వదిలి తన లక్ష్యాన్ని అన్వేషిస్తూ ఎన్నో పవిత్ర క్షేత్రాలను దర్శిస్తూ పయనించసాగాడు. ఆ పయనంలో తిరుపతిలో రోజు కూలీగా పనిచేయడం, షిరిడీలో ఆశ్రమాన్ని, గ్రంథాలయాన్ని శుభ్రం చేయడం వంటి పనులు చేస్తూ మే 18వ తేదీ 1943లో ఋషికేశ్‌లోని శివానంద ఆశ్రమానికి వెళ్ళి స్వామి శివానంద

**అపకారికి ఉపకారం చేయుటమే ఉత్తమ లక్షణం**

పాదపద్మాల చెంత చేరాడు. 1943ను 2008 లో బ్రహ్మలీనమయ్యేవరకు స్వామి శివానందగారి ప్రధమ శిష్యుడిగా, అంతర్జాతీయ కార్యదర్శిగా, దివ్యజీవన సంఘం అధ్యక్షులుగా అపారమైన సేవలనందించారు. విదేశాలలో పర్యటించి భారతీయ ఆధ్యాత్మిక సంస్కృతిని స్వామి శివానంద ఆధ్యాత్మిక బోధనలను, వారి సిద్ధాంతాలను నిష్ఠగా ప్రచారం చేశారు.

**స్వామి శివానంద శ్రీధరుని గురించి, సన్యాసం స్వీకరించిన తర్వాత స్వామి చిదానంద గురించి మాట్లాడుతూ "ఇతడు సిద్ధపురుషుడు, ఇదే ఇతని చివరి జన్మ, ఇతడు జీవన్ముక్తుడు, దివ్యజీవనసంఘానికి కోహినూర్ వజ్రం వంటివాడు" అని ప్రశంసించారు.**

స్వామి చిదానంద జీవనశైలిని గమనిస్తే వారు సేవకు, ప్రేమకు అత్యంత ప్రాధాన్యత నిచ్చేవారు. విద్యార్థి జీవనంలోనే తమ ప్రాసాదంలోని ప్రాంగణంలో చిన్న చిన్న గుడారాలు నిర్మించి కుష్ఠ రోగులను చేరదీసి సేవలందించేవారు. శివానంద ఆశ్రమంలో చేరిన తర్వాత కూడా శివానంద సర్వీస్ హోమ్ స్థాపించి ఋషికేశ్, మునికీరేతి ప్రాంతాల్లోని కుష్ఠురోగులకు ఆశ్రయం కల్పించి గణనీయమైన సేవలనందించారు. వారి జీవితంలోని కొన్ని సంఘటనలను గమనిస్తే వారి సేవాభావం, కర్మయోగం గురించి కొంత అవగాహన ఏర్పడుతుంది.

– స్వామిజీ ఋషికేశ్ నుండి హరిద్వార్ కారులో పయనింఎచే ఒక సందర్భంలో రోడ్డుపై ఒక వ్యక్తి ప్రమాదానికి గురై దెబ్బలుతగిలి రక్తం స్రవిస్తూ బాధపడుతూ అగుపడ్డాడు. స్వామీజీ కారును ఆపి డ్రైవర్‌తో ఆ వ్యక్తిని కారులో ఎక్కించుకొని దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్ళాలని అన్నాడు. డ్రైవర్ తటపటాయిస్తుంటే 'నేనే స్వయంగా ఇతణ్ణి తీసుకెళ్తానులే. నీవు కారు తీసుకొని వెళ్ళు' అని చెప్పారు. వారి సేవాభావానికి ప్రభావితుడైన డ్రైవర్ తాను సహాయంచేసి ఆ వ్యక్తిని కాపాడారు. ఏ జీవికైనా, ఏ సమయంలోనైనా సేవలందించడమే స్వామీజీ జీవనలక్ష్యం.

– స్వామీజీ భువనేశ్వర్‌లో పర్యటిస్తున్నప్పుడు శివానంద సెంటినరీ స్కూల్‌కు వెళ్ళారు. గేటు దగ్గర నుండి భవనంవైపు ఉన్న రోడ్డుపై కారు మెల్లగా పోతుంటే అకస్మాత్తుగా కారు ఆపమని, తాను దిగి ఓ చిన్న బంతి మొక్క దగ్గరికి వెళ్ళాడు. ఆ మొక్కకు ఒక కొమ్మ విరిగి వేలాడుతూ ఉండడాన్ని గమనించారు. ఆ మొక్క దగ్గర కూర్చొని ఒక చిన్న కార్డుబోర్డు ముక్కను, కొంత దారాన్ని తెమ్మని అంతేవాసులకు పురమాయించారు. ఆ కొమ్మను అతి జాగ్రత్తగా పై కెత్తి ఆ కార్డుబోర్డు ముక్కల్ని దారంతో చుట్టి జాగ్రత్తగా కట్టారు. దాదాపు ఇరవై నిముషాల సేపు పనిలో నిమగ్నమై తృప్తితో శ్వాసతీసుకున్నారు. ఒక డాక్టరు ఎముకలు

**అందరి మేలు కోరుకోవటమే మనకు మేలు**

విరిగిన రోగికి ఎంత శ్రద్ధతో జాగ్రత్తగా శస్త్రచికిత్స చేస్తారో అంతే శ్రద్ధతో ఆ మొక్కకు కార్డు బోర్డు ముక్కల్ని దారాన్ని చుట్టాడు. ప్రతి జీవిలో పరమాత్మ ఉంటాడని, ఆ జీవికి సేవ చేయడం పరమాత్మను సేవించడమే అని నమ్మిన సాధుపుంగవుడు స్వామి చిదానంద.

– మరో సందర్భంలో ఆ శివానంద సెంటినరీ స్కూల్ సమీపంలో స్వామీజీ సాయంకాలం సమయంలో సేదతీర్చుకుంటున్నారు. దగ్గర ఎక్కడి నుండో ఓ కుక్క మూల్గు వినిపించింది. స్వామీజీ బయటకు వచ్చి కుక్క ఎక్కడ ఉందో చూసి దానికి ఓ రొట్టె ముక్క పెట్టమని శిష్యులకు చెప్పారు. వారు ఎంత వెదికినా అగుపడలేదు. స్వామీజీ స్వయంగా ఒక రొట్టె ముక్క తీసుకొని కొంత దూరం రాగానే, వారికోసమేనా అన్న విధంగా కుక్క వారికి ఎదురుగా వచ్చింది. స్వామీజీ దానికి రొట్టె ముక్క అందించి, తలపై దువ్వి దానికి సాంత్వన కల్పించారు. ఆ తర్వాత ఆ కుక్క అగుపడలేదు. ఇది స్వామీజీకి ఇతర జీవులకు ఉన్న అవినాభావ సంబంధం.

– డెహ్రాడూన్‌లోని శాంతినివాస్‌లో అనారోగ్యంతో ఉన్న స్వామీజీ మెల్లగా పచారు చేస్తున్నారు. ఈగలు, దోమలు స్వామిజీకి బాధకలిగించకుండా అంతే వాసులు ఒక తుండుగుడ్డతో విసురుతున్నారు. ఒక్క దోమ మాత్రం స్వామీజీ పాదాల వెంట తిరుగుతూ ఉంది. ఎంత ప్రయత్నం చేసినా అది దూరంగా వెళ్ళలేదు. స్వామీజీ తన శిష్యులతో "ఏ జన్మలో దానికి, ఈ శరీరం ఋణపడి ఉందో ఏమో, అది నావెంట వస్తుంది" అన్నారు. వారి మనస్సులోని మాటను అర్థం చేసుకున్నదో ఏమో అన్న విధంగా ఆ దోమ స్వామి వారి పాదాలను స్పృశించి ఎగిరి పోయింది. స్వామి మాటలలోని అంతరార్థం గురుదేవులను, గురు మహారాజ్‌లను వెంబడిస్తే, వారి మార్గంలో పయనిస్తే సంసారబంధం నుండి స్వేచ్ఛ లభిస్తుంది.

– శాంతి నివాస్‌లో స్వామీజీకి శిరోముండనం చేయడానికి ఖయ్యూమ్ అనే క్షురకుడు వచ్చేవాడు. స్వామీజీ ప్రవేశించగానే "సలాం ఆలేకుమ్" అని ఖయ్యూం అభివాదం చేసేవాడు. "వాలేకుమస్సలామ్" అని స్వామిజీ ప్రతి అభివాదం చేసేవారు. ప్రక్కన గోడ సహాయంతో ఒక కాలుపైకి ఎత్తమని స్వామీజీ అనేవారు. ఖయ్యూం తన పాదాన్ని ఎత్తగానే తన శిరస్సును ఆ క్షురకుని పాదాలకు ఆనించేవారు. అదేవిధంగా మరో పాదం నుండి కాలిధూళి తన వ్రేళ్ళతో తీసి తన శిరస్సునందు ధరించేవారు. ముండన కార్యక్రమం తర్వాత కవరులో భూరిగా డబ్బు అందజేసేవారు. ముండన కార్యక్రమం జరుగుతున్నంత వరకు స్వామిజీ కళ్లు మూసుకొని ధ్యాన ముద్రలో ఉండేవారు. కార్యక్రమం ముగిసిన తర్వాత తిరిగి ఆ

**సత్యమనే సూర్యుడిని అసత్యమనే మేఘాలు కప్పజాలవు**

క్షురకునికి అభివాదం చేసేవారు. ప్రతిరోజు మసీదుకు వెళ్లి నమాజు చేయమని ఖయ్యూమ్‌కు సలహా ఇచ్చేవారు.

ఎదుటి వ్యక్తి ఏ మతం వాడైనా, ఏ స్థాయి వాడైనా అందరిలో ఆ పరమాత్మయే ఉన్నాడని, తనలో ఉన్న పరమాత్మ, ఎదుటి వారిలో ఉన్న పరమాత్మ ఒక్కడే అని నమ్మిన మహనీయుడు స్వామీజీ, ఆచరించి చూపే సాధుపుంగవుడు.

– బద్రీనాథ్ మందిరానికి ముఖ్య పూజారి రావల్‌జీ. వారు స్వామిజీ దర్శనానికై డెహ్రాడూన్ వచ్చారు. తన గదిలో నుండి బయటకు వచ్చిన స్వామీజీ "జై బద్రీవిశాల్" అంటూ ఆ రావల్‌జీకి సాష్టాంగ ప్రణామాలు చేశారు. స్వామీజీ వారికి, వారి శిష్యబృందానికి తగిన సత్కారంచేసి ప్రసాదం అందించి గౌరవంగా వీడ్కోలు ఇచ్చారు.

– ఋషీకేశ్‌లో కైలాస ఆశ్రమం సమీపంలో మధువన్ ఆశ్రమం, భగవాన్ జగన్నాథ్ మందిరం ఉంది. మధువన్ ఆశ్రమం నుండి స్వామి భక్తియోగిరాజ్ మహారాజ్ స్వామీజీ దర్శనానికై శాంతి నివాసానికి వచ్చారు. స్వామి చిదానంద హాల్‌లోకి ప్రవేశించి "జై జగన్నాథ్, జై బలభద్ర, జై సుభద్ర" అంటూ స్వామి యోగిరాజ్ మహారాజ్‌కు సాష్టాంగ ప్రణామాలు చేశారు. స్వామి యోగిరాజ్, స్వామి చిదానందతో "స్వామీజీ ! మీరు మాకు గురుతుల్యులు. మీరు మాకు సాష్టాంగ ప్రణామం చేయడం ఉచితం కాదు" అన్నారు. స్వామి చిదానంద అత్యంత వినయ పూర్వకంగా "మీరు భగవాన్ జగన్నాథ్ మహాప్రభువుకు సేవకులు అందుకే మీ ముందు ప్రణమిల్లాను. భగవంతుని దర్శనం అంతర్ దృష్టితో చేసుకోవాలి. మాంసనేత్రాలు 'అతని' మాయా ప్రభావాన్నే చూస్తాయి" అంటూ ఆప్యాయంగా బదులిచ్చారు.

భగవద్భక్తులు ఎవరైనా పూజనీయులు అని తెలియజేస్తాయి ఈ సంఘటనలు.

– తన భారతదేశయాత్రలో భాగం స్వామీజీ చాలా సార్లు చెన్నై వెళ్ళారు. అక్కడ నుండి పట్టామడై చేరేవారు. ఎందరో భక్తులు స్వాగతం పలికేవారు. ఒక వ్యక్తి రెండు చేతులు జోడించి "సాష్టాంగ ప్రణామం" అనేవాడు స్వామీజీతో. ఇలా రెండు మూడు సార్లు జరిగింది. ఒకసారి స్వామీజీ చెన్నై ప్లాట్ పారమ్‌లో రైలు దిగారు. సన్నగా వర్షం వస్తుంది. ఆ వ్యక్తి మామూలుగా స్వామీజీ వద్దకు వచ్చి చేతులు జోడించి "సాష్టాంగ ప్రణామ్" అన్నాడు. తక్షణం స్వామీజీ క్రింద బురదగా ఉన్నదన్న విషయాన్ని విస్మరించి బోర్లపడుకొని ఆ వ్యక్తి సాష్టాంగ ప్రణామం చేస్తూ "సాష్టాంగ ప్రణామమ్ ఇలా చేయాలి. నీ శరీరంలోని ఎనిమిది అంగాలు భూమిని స్పృశించాలి" అని బోధించారు. అందరూ అవాక్కయ్యారు. స్వామి

**లక్ష్య సాధనకు ప్రయత్నం ఆప కూడదు, వెను తిరగ కూడదు**

బట్టలు అన్ని బరదకొట్టుకొని పోయాయి. తనపని పూర్తి అయినట్టు భావించి స్వామిజీ అక్కడి నుండి కదలిపోయారు. స్వామిజీ వారి వినయానికి ఇది పరాకాష్ఠ.

– ఓ ఆశ్రమానికి సంబంధించిన మహామండలేశ్వర స్వామీజీ, స్వామి చిదానంద దర్శనానికై శాంతినివాస్ వచ్చారు. ఇరువురి మధ్య కొంత సమయం ఆధ్యాత్మిక చర్చ జరిగింది. ఆ సందర్భంగా మహామండలేశ్వరుడు స్వామి చిదానందతో "స్వామీజీ, నా మనస్సులో ఒక శంక ఉంది. మీరు తప్ప వేరెవరూ దాన్ని తీర్చలేరు. తమకన్నా అధికులైన వ్యక్తులను కలిసినప్పుడు ఎంతో ఆనందం కలుగుతుంది. కాని కొన్ని సమయాలలో ఆ వ్యక్తిపట్ల అసూయ మనసులో పొడసూపుతుంది. ఈ అసూయ భావాన్ని ఎలా తొలగించుకోవాలి ? మనం వేద వేదాంతాలను, ఉపనిషత్తులను అధ్యయనం చేశాం. మహామండలేశ్వర బిరుదు లభించింది. ఎందరో శిష్యగణం ఉంది. అసూయ భావం ఎందుకు కలుగుతుంది ? దీన్ని ఎలా తొలగించుకోవాలి ? అన్ని ప్రశించాడు.

**స్వామి చిదానంద కొంత సమయం మౌనం వహించి ఇలా బదులిచ్చారు. "దీని పరిష్కారం చాలా సులువు. అందరిలో పరమాత్మ వసించి ఉంటారన్న భావన నిరంతరం కలిగి ఉండాలి. దీనిని సాధన చేస్తూ అలవాటుగా మార్చుకోవాలి. అందరిలో మీరు పరమాత్మను దర్శిస్తే తనలో ఉన్న పరమాత్మ అందరిలో ఉన్నాడని భావిస్తే మీరు ఇతరులపై ఎలా అసూయ పెంచుకుంటారు ? మీకు ఎవరిపట్ల అసూయ ద్వేషాలు కలిగాయో ఆ వ్యక్తికి సాష్టాంగ ప్రణామంచేసి, మీ పట్ల అసూయ పెంచుకున్నానని నిజంచెప్పి క్షమించమని కోరాలి. దానితో మీలోని అసూయభావం అంతరించి పోతుంది. మీరు ఆ విధంగా చేయలేని పరిస్థితిలో మానసికంగా అతని ముందు ప్రణమిల్లి, తనను క్షమించమని భగవంతుడిని ప్రార్థించాలి. మీరు ఒక గదిలో ఏకాంతంగా కూర్చొని, మీ ఇష్ట దైవాన్ని క్షమించమని ప్రార్థించాలి. దీనితో మీ మనస్సు పవిత్రమవుతుంది. ఎంత ఉదాత్తమైన బోధన,ఎంత పవిత్రమైన సందేశం.**

– స్వామి శివానంద జన్మించిన పట్టామడైలోని స్వామి శివానంద హాస్పిటల్‌కు ప్రతి సంవత్సరం స్వామి చిదానంద వెళ్ళి సత్సంగం చేసేవారు. సత్సంగం తర్వాత భక్తులందరికీ స్వయంగా ప్రసాదం అందించేవారు. ఒక సంవత్సరం ఇలాంటి సత్సంగం కొన్ని రోజులు పాటు జరిగింది. ప్రతి రోజు స్వామి ప్రసాదం అందించారు. చివరి రోజు అందరికీ ప్రసాదం అందించి ఎవరికోసమో ఎదిరి చూస్తున్నట్లు ఆగిపోయారు. 'అందరికీ ప్రసాదం ముట్టిందా? ఎవరు మిగిలిపోలేదు కదా ?" అని ప్రశ్నించి, ప్రతి రోజు ఓ అమ్మాయి ఎఱ్ఱ అంచుగల తెల్ల

**పరమాత్మను స్మరించు - నిశ్చితంగా జీవించు**

వస్త్రాలు ధరించి, నుదుటన తిలకంతో వచ్చి ప్రసాదం తీసుకొనేది. ఈ రోజు రాలేదా ?" అని భక్తులను విచారించారు. స్వామి శరవణభవానంద, మిగతా సేవకులు అలాంటి అమ్మాయిని మేము చూడలేదన్నారు.

"ఆ అమ్మాయి తప్పకుండా కన్య కుమారి మాతయే. ఇది గురుదేవుల జన్మస్థలం. అత్యంత పవిత్రమైన స్థలంలో ఆవిడ పాదాలు పడడం అదృష్టం. మాతా ఆశీస్సులతో ఈ స్థలం ఇంకా పవిత్రతను పొందింది" అని ఆనంద బాష్పాలు రాల్చారు".

అందరూ ఆశ్చర్యపోయారు. అమ్మవారు మానవ రూపం ధరించి స్వయంగా స్వామీజీ చేతుల మీదుగా ప్రసాదం స్వీకరించడం అనిర్వచనీయ సంఘటన.

స్వామిజీ జీవితంలో ఇలాంటి సంఘటనలెన్నో ఉన్నాయి. స్థూలంగా గమనిస్తే ఈ సంఘటనలు చిన్నవిగా అల్పంగా అగుపడవచ్చు. దీర్ఘంగా ఆలోచిస్తే ఈ సంఘటనల ద్వారా స్వామి చిదానంద వారి సేవాభావం వారి భక్తి ప్రపత్తులు, ప్రతిజీవి పట్ల వారి ప్రేమ, వాత్సల్యం దర్శనమిస్తాయి. బ్రహ్మలీనమైన స్వామి చిదానంద జీవన్ముక్తులు. వారు ప్రాతః స్మరణీయులు. వారి స్మరణ ఎంతో పుణ్యప్రదం.

✶

**మహనీయులెవరూ విజయ**
**శిఖరాలను ఒక్క అడుగులో,**
**ఒక్క రోజులో అధిరోహించలేదు.**
**ప్రపంచమంతా గాఢనిద్రలో,**
**విశ్రాంతిలో ఉన్న సమయంలో**
**ఎన్నో సుఖాలు వదులుకుని**
**ఒక్కొక్క అడుగూ కష్టపడుతూ పాకారు.**

ఆలోచనలు ఉన్నతమైతే - ఆచరణ మహోన్నతమగును

# శ్రావణంలో సంపద సౌందర్యం

- ఆచార్య కసిరెడ్డి

## శ్రావణ శుభం శుభం

'సావన్ భాదో (శ్రావణ భాద్రపదాలు) అనే సమాసం హిందీలో ప్రయోగంలో ఉంది. సావన్ మంగళానికి, భాద్రపదం అమంగళానికి వాడుతుంటారు.

శ్రావణానికి పూర్వమే వర్షాలు పడతాయి. దాదాపు రెండు మాసాల పంట భూమ్మీద ఉంటుంది. ఎటు చూచినా భూమి పచ్చగా ఉంటుంది. జీవితంలో వైభవం ప్రకృతిలో పచ్చదనం.

పంటవల్లనే వైభవం. అలాంటి పంటకు మూలం భూమి. ఆ భూమి పచ్చగా ఉండడమే శుభం, శివం, మంగళం, వైభవం.

## సంవత్సరాది నుండి శ్రావణం వరకు

శిశిరం పూర్తయి వసంతం ప్రారంభమయ్యే సందర్భంలో సంవత్సరాది వస్తుంది. అప్పటి నుండి వసంతం, వర్షం జీవితంలో కర్మయోగం, హర్షం దండిగా ఉన్న జీవనం. చైత్రం, వైశాఖం, జ్యేష్ఠం, ఆషాఢం... ఈ నాలుగు మాసాలూ ఈ విధంగా గడిచిపోతాయి. శ్రావణం రాగానే వ్యవసాయం పనులు తగ్గి ఉంటాయి. అందువల్ల కుటుంబాల్లో ఇతర కార్యక్రమాలవైపు దృష్టి పడుతుంది.

## అధ్యయనం ప్రారంభం

వర్షాలు పడి సస్యం భూమిమీద ఉన్నందువల్ల పనులెక్కువగా ఉండవు. పంట రక్షణ పైననే దృష్టి ఉంటుంది. అందుకే శ్రావణమే అధ్యయన ప్రారంభానికి అనుకూలంగా ఉంటుంది. పూర్వం నుండి వేదాధ్యయన ప్రారంభదినంగా శ్రావణ పూర్ణిమను ఎంచుకొన్నట్లు తెలుస్తుంది. శ్రీకారం కూడా ఈ రోజే పెట్టించడం అనూచానంగా వస్తోన్న సంప్రదాయం. పూర్ణిమతో ప్రారంభమయ్యే పున్నమిలా, నిండు వెలుగూ ఉండాలనే ఆశాభావం కూడా ఉంది.

**అహంకారము పతనానికి మూలము**

"శ్రావణంబున పుత్ర సంపద కలుగును' అనే నమ్మకం ఉంది. చైత్రంలో ఇల్లు కడితే కట్టినవారికి హాని అని, వైశాఖమున వైభవం కలుగుతుంది అని, జ్యేష్ఠంలో జంతు మృత్యు భయమని, ఆషాఢంలో పశువులకు అనర్థం కలుగుతుందని, శ్రావణంలో పుత్ర సంపద కలుగుతుందని, భాద్రపదంలో ఆపదలు వస్తాయని, ఆశ్వీజంలో అతి కలహమని, కార్తీకంలో కడితే కలిమి కలుగుతుందని, మార్గశిరంలో వైభవం మహిమలు చూపిస్తుందని, పుష్య మాసంలో కడితే ఇల్లు అగ్ని పాలబడతుందని, మాఘమాసంలో వైభవం మాయమవుతుందని, ఫాల్గుణంలో ఇల్లు కడితే ప్రాణహాని అని – ఒక ఆచారమైన శ్లోకం ద్వారా పద్యం ద్వారా తెలుస్తున్నది. మొత్తం మీద శ్రావణంలో ఇల్లు కట్టడం శుభం అనీ, పుత్రసంపద కలుగుతుందనీ నమ్మకమున్నది. అయితే ప్రారంభమా, నిర్మాణమా, ముగింపా అనే విషయంలో అభిప్రాయ భేదాలున్నాయి.

## వ్రతాలు - తపాలు - జపాలు

శ్రావణమాసంలో ఎన్నో వ్రతాలు పాటిస్తారు. మాస ప్రారంభంలోనే పాయస పరమాన్నాలు చేసుకుంటారు. పున్నమికి ముందున్న శుక్రవారం నాడు వరలక్ష్మి వ్రతం చేస్తారు. ఇది సర్వ సాధారణంగా రెండో శుక్రవారమే అవుతుంది. అయితే మూడో శు క్రవారం కూడా జరుపుకునే ఆచారముంది. శ్రావణంలో ప్రతి శుక్రవారం వ్రతాలు చేస్తారు. ఎన్నో వ్రతాలు ఈ మాసంలో స్త్రీలు ప్రారంభిస్తారు.

## రాఖీ పౌర్ణమి

శ్రావణ పౌర్ణమినాడు ఉత్తరభారతంలో రక్షాబంధన కార్యక్రమం జరుగుతుంది. రాష్ట్రీయ స్వయం సేవక సంఘం నిర్వహించే ఈ ఉత్సవం దేశవ్యాప్త సామాజిక ఉత్సవ మయింది. ఎవరికి ఎవరైనా రక్ష ధరింపజేయవచ్చు. పురోహితుడు ఆలయానికి వచ్చిన వారందరికీ రక్ష కడతాడు. ప్రతి గృహానికి వెళ్ళి రక్ష కట్టవచ్చు. పూర్వకాలంలో (భవిష్యపురాణం) కథ ప్రకారంగా శచీదేవి బృహస్పతి ప్రేరణతో ఇంద్రునికి రక్ష కట్టి విజయేంద్రుడయ్యేట్లు చేయగలిగింది. కాని రాను రాను ఇది అన్నా చెల్లెళ్ళ పండగయ్యింది. సంఘం కారణంగా "నాకు నీవు రక్ష – నేను నీకు రక్ష ; మనమిరువురం మన దేశానికి రక్ష" అంటూ రక్ష ధరించే సంప్రదాయం స్థిరపడింది.

## గౌరీ వ్రతం

శ్రావణమాసంలోని మొదటి మంగళవారం నాడే శ్రావణ మంగళ గౌరీవ్రతం నిర్వహించే సంప్రదాయమున్నది. మంగళవారం నాడు గౌరీదేవిని పూజించటం వల్ల జీవితం సౌభాగ్యమయమవుతుందని విశ్వాసం. ముత్తయిదువులకు ఇది యెంతో శుభదాయకం.

**అందరిని ఆదరించేవారు ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటారు**

## జంద్యాల పున్నమి

దక్షిణభారతంలో శ్రావణ పౌర్ణమినాడు జంధ్యాలు ధరిస్తారు. ఋగ్వేద ఉపాకర్మగా దీనిని నిర్వహించేవారు ఒకరోజు ముందునుండే నూతన యజ్ఞోపవీతాలు ధరిస్తారు. ఈ పౌర్ణమిని నూలుపున్నమి అనీ, జంద్యాల పున్నమి అనీ పిలుస్తారు. పట్టు లేదా నూలు వస్త్రధారణ వ్రతదీక్షకు గుర్తు.

## శ్రీకృష్ణాష్టమి

ఈ మాసంలో బహుళ అష్టమినాడు శ్రీకృష్ణ జయంతి నిర్వహిస్తారు. ఈ రోజునే కృష్ణాష్టమి అంటారు. అనేక ప్రదేశాలలో బాలబాలికలకు కృష్ణుని వేషం వేసి బాల గోకులం నిర్వహిస్తారు. శ్రావణ బహుళ చతుర్దశి నాడు కూడా వ్రతాలు చేస్తారు.

## నాగుల పంచమి

శ్రావణమాసంలో శుక్లపంచమినాడు నాగులపంచమి నిర్వహిస్తారు. కొందరు అంతకు పూర్వమే చవితి నిర్వహిస్తారు. నాగులను పూజిస్తారు. పాము పుట్టల్లో పాలు పోస్తారు. నాగులను ఆరాధించే పద్ధతి అనాదిగా ఈ దేశంలో కొనసాగుతున్నది. విషాన్ని కూడా అమృతంగా మార్చుకోవాలనే సందేశమే ఈ పండగ ద్వారా అందుతోంది.

## శ్రావణంలో ప్రతిరోజూ ఉత్సవమే

ఆషాఢంలో బోనాలు తీసి అమ్మవారిని ఉపాసించి, శక్తి సముపార్జన చేయడం సంప్రదాయం. ఆషాఢం తర్వాత ఈ శ్రావణంలో జీవితాన్ని అలంకారమయం, సౌందర్యమయం, సౌభాగ్యమయం చేసుకోవడానికి ప్రయత్నిస్తారు. అందుకే లక్ష్మీదేవిని ఆహ్వానించి పూజిస్తారు. స్త్రీలు నిత్య కుంకుమాశోభితలవుతారు.

## కాలచక్ర గమనంలో ...

ఋతువులను బట్టి పండుగలు నిర్వహించుకోవడం హిందూ సమాజానికి అనాదిగా వస్తున్నదే. వర్షఋతువులో శ్రావణం వస్తుంది. వ్యవసాయం పనులు తగ్గుతాయి. భూమి మీద పంట ఎదుగుతుంది. నిత్య కర్మిష్ఠిగా మనిషి జీవించాలి. అందుకే శ్రావణం అంతా సంబరాలమయంగా ఉంటుంది. ఈ సంబరాలు వినోదాలు కావు. అవి వ్రత దీక్షా దాయకాలు. మనస్సును సుస్థిర పరచేవే ఈ వ్రతాలు. మనస్సు బుద్ధి స్థిరంగా ఉన్నప్పుడే ఏ కార్యమైనా విజయాల్ని సాధిస్తుంది. మంచి ఫలితాలనిస్తుంది. శ్రావణంలోని వ్రతాలు - ఉత్సవాలన్నీ మనిషిని దృఢచిత్తుణ్ణి చేస్తాయి. కార్యాచరణ పథంలో విజయాన్ని సిద్ధింపజేస్తాయి. ✶

**లక్ష్యం లేని జీవితం గవ్వతో సమానం**

# బుద్ధ అష్టాంగ మార్గం

**- సిలువేరు సుదర్శన్**

దుఃఖం నుంచి శాశ్వత విముక్తి పొందాలంటే అవిద్యను నశింపజేయాలి. జ్ఞాన సంబుద్ధి పొందాలి. మరి అన్నింటికి మూలమైన అవిద్యను ఎలా తొలగించుకోవడం ? దీనికి బుద్ధుడు ఎనిమిది అంశాలతో కూడిన మార్గం ఉపదేశించాడు. అదే ఆర్య అష్టాంగిక మార్గం.

**మొదటిది సమ్యక్ దృష్టి :** సమ్యక్ అంటే సరైన, యోగ్యమైన. జీవితం దుఃఖమయమని, దానికి కారణం వున్నదని, దాన్ని తొలగించుకోవడమే మానవ జీవిత లక్ష్యమని తెలుసుకోవడమే "సమ్యక్ దృష్టి", రెండవది సమ్యక్ సంకల్పం; అంటే కోరికలను విసర్జించాలని, ఏ ప్రాణికి అపకారం చేయరాదని సంకల్పించుకోవడం.

**సమ్యక్ వచనం :** ఎట్టి పరిస్థితులలోను అసత్యం చెప్పరాదు. అప్రియవాక్కులు పలయికరాదు. ఎవరిని తూలనాడరాదు. అవహేళన చేయరాదు.

**సమ్యక్ కర్మ :** అహింస, అపరిగ్రహం, బ్రహ్మచర్యం, మద్యనిషేధం ఇత్యాది సత్కర్మానుష్ఠానం.

**సమ్యక్ జీవనం :** ఆయుధాలను, జంతువులను, మద్య, మాంసవిషాలను విక్రయించే వ్యాపారం చేయరాదు. వృత్తిలో వంచన తగదు. అవినీతి మార్గాన్ని విసర్జించాలి.

**సమ్యక్ వ్యాయామం (మంచి ప్రయత్నం) :** మనస్సులోకి ఎట్టి చెడు తలంపులు రానివ్వరాదు. మానసిక దౌర్బల్యాలను, అవ్యవస్థను, సందిగ్ధతలను అరికట్టాలి. ఉదాత్తాలోచనలే అభ్యసించాలి.

**సమ్యక్ స్మృతి :** మనస్సును ఎప్పుడూ నిర్మలంగా, నిశితంగా వుంచుకోవాలి. ఇంద్రియ, ప్రాపంచిక సుఖాలపై మక్కువను త్యజించాలి.

**సమ్యక్ సమాధి :** యోగ్యమైన విధానంలో ధ్యానించాలి. మనస్సును దుష్టాలోచనలకు దూరంగా వుంచాలి. తృష్ణను పూర్తిగా త్యజించాలి. మనస్సును ఏదో ఒక మంచి ఆలోచనలపై లగ్నంచేసి దాని ధ్యానంవల్ల లభించే సంతోషాన్ని అనుభవించాలి. అప్పుడు మనస్సు సుఖ

**సరళ స్వరూపులే - సత్య స్వరూపులు**

దుఃఖాది ద్వంద్వాలకు అతీతమై, ఒక నైర్మల్యాన్ని, ఒక ఎరుకను, ఒక సంబోధిని పొందుతుంది. అదే నిర్వాణం, శాశ్వతానంద స్థితి.

పైన పేర్కొన్న అష్టాంగిక మార్గ వివరణను బట్టి బుద్ధుడు నైతికత్వానికి సత్కర్మకు, సచ్ఛీలానికి, సదాలోచనకు, సన్మార్గావలంబకు ఎంత విలువ ఇచ్చాడో తెలుస్తుంది. బుద్ధునికి అన్నిటిలోను మధ్యమవాదం. భోగలాలస పనికిరాదన్నాడు. అలాగే శరీరాన్ని హింసపెట్టే కఠోరతపస్సు కూడా పనికిరాదన్నాడు. ఈ రెండు అతి ధోరణులకు మధ్యస్థంగా ఉన్న నైతిక జీవనాన్ని ఆయన బోధించాడు. సమ్యక్ అంటే సరియైన, యోగ్యమైన, సముచితమైన, సమతుల్యమైన అని అర్థం. అందుచేత మానవుడు సమ్యగాచరణను, సమ్యగ్జీవనాన్ని అలవరచుకోవాలి. ఆ మార్గమే (అష్టాంగిక మార్గం) అవిద్యా నిర్మూలనకు, నిర్వాణానికి, శాశ్వతానందానికి దారి తీస్తుంది. ఆత్మ గురించి, పరమాత్మ గురించి, పరలోకం గురించి, మరణానంతర జీవితం (లైఫ్ ఆఫ్టర్ డెత్) గురించి శుష్కచర్చలతో కాలం గడపడం కంటే నీతిమంతమైన జీవితం గడపడం ముఖ్యమని, అదే నివృత్తి మార్గమని బుద్ధుడు బోధించడం వల్లనే బౌద్ధమతానికి దేశదేశాలలో అంతప్రాచుర్యం కలిగింది.

**– బుద్ధ బోధలో మరికొన్ని విశేషాలున్నాయి. "నేను చెబుతున్నాను కనుక మీరు వినాలి. గుడ్డిగా నమ్మాలి" అని ఆయన అనలేదు. తాను తన జీవితంలో ఆచరించి, నిగ్గు తేల్చుకొని, నిజమని నమ్మిన తర్వాతనే తన మార్గాన్ని ఇతరులకు బోధించాడు. తనకు ఆచరణ సాధ్యమైనది. ఇతరులకు కూడా ఆచరణ సాధ్యం కాగలదని భావించి అవి సరైనవో కావో తేల్చుకోవాలి. ఎవరూ ఎవరికీ గురువు, మార్గదర్శి కాలేరు. ఎవరికి వారే గురువు మార్గదర్శి. ఎవరంతట వారే సత్యాన్ని కనుగొనాలని "ఆత్మదీపోభవ" (నీకు నీవే దీపం కావాలి) అన్నది ఆయన ఉపదేశం.**

✶

**ముందు మేఘాలతో కప్పబడి అవి తొలగిన వెంటనే ఏ విధంగా సూర్యుడు దేదీప్యంగా భాసిస్తాడో, అదే విధంగా మనలోని అనంతత్వాన్ని జ్ఞానం, ఆవిష్కరింప చేస్తుంది.**

– స్వామి రంగనాథానంద

ఎంత కోల్పోయినప్పటికీ భవిష్యత్తు మిగిలే ఉంటుంది

# నామదేవ్

ఆంగ్లమూలం - స్వామి శివానంద అనువాదం - శ్రీవత్స

నామదేవ్ మహారాష్ట్ర ప్రదేశంలో గొప్ప యోగీశ్వరుడు. అతడు భగవాన్ శ్రీకృష్ణుని సేవకుడు కాదు, స్నేహితుడు. నామదేవ్ భగవాన్ శ్రీకృష్ణుని అంశగల మహనీయుడుగా ప్రతీతి. దామశెట్టి, గుణాబాయి దంపతులకు క్రీ॥శ॥ 1269లో పండరిపూర్‌లో జన్మనెత్తారు. నామదేవ్ తల్లిదండ్రులు పండరిపూర్‌లలో వెలసిన 'విఠలుని' భక్తులు. రెండు సంవత్సరాల వయస్సులో ఆ చిన్నారి పలికిన తొలి పలుకు 'విఠల'.

తనతోబాటు తల్లి ప్రతిరోజు 'విఠోభా' మందిరానికి వెళ్ళడానికి ఎంతో సంతోషించేవాడు. తల్లి పరమాత్మునికి పూజచేస్తుంటే 'విఠల, విఠల' అని నామ గానం చేసేవాడు. ఏడు సంవత్సరాల వయస్సులో ఒక జత చిరుతలు ధరించి దైవమందిరంలో ఆనందంగా నామగానం చేస్తూ చిందులు వేసేవాడు. విద్యాభ్యాసంపై ఏ మాత్రం శ్రద్ధ ఉండేదికాదు. ఒక రోజు తల్లి గుణాబాయి దేవాలయానికి వెళ్ళలేక ఒక ప్లేటులో ప్రసాదాన్ని ఉంచి భగవంతునికి నివేదన చేయమని నామదేవ్‌ను పంపింది. విఠోభా, ప్రసాదాన్ని స్వీకరించడంలేదని గట్టిగా రోదించాడు. ఆ బాలుని ప్రేమకు, భక్తికి మెచ్చి విఠోభా స్వయంగా ప్రసాదాన్ని స్వీకరించాడు. ఖాళీ ప్లేటుతో నామదేవ్ తల్లి వద్దకు వచ్చి విఠోబా ప్రసాదాన్ని స్వయంగా స్వీకరించాడని సంతోషంగా తెలిపాడు. తల్లి ఎంతో ఆశ్చర్యపోయింది. మరుసటి రోజు నామదేవ్ వెంబడి ప్రసాదాన్ని తీసుకొని మందిరానికి వెళ్లింది. ఆ రోజు కూడా పరమాత్మ స్వయంగా ప్రసాదాన్ని స్వీకరించడం గమనించి ఆనందంతో పరవశించి పోయింది. నామదేవ్‌లాంటి గొప్ప భగవద్భక్తునికి తల్లిగా పరమాత్మకు తన కృతజ్ఞతలు తెలియజేసింది..

నామ్‌దేవ్‌కు రాధాబాయితో వివాహం జరిగింది. ఆవిడ ప్రాపంచిక భోగాలకు అలవాటు పడ్డ వ్యక్తి. నామదేవ్ కుటుంబం అత్యంత బీదస్థితిలో ఉంది. నామదేవ్ లౌకిక వ్యవహారాలకు దూరంగా ఉండేవాడు. నిరంతరం భగవద్భక్తిలో మునిగిపోయి ఉండేవాడు. పరీషా భగవత్ అనే భక్తుడు రుక్మిణీ దేవిని ప్రార్థించి పరశువేది శిలను సంపాదించాడు. ఇనుమును బంగారంగా

ప్రచారం కన్నా - ఆచరణ మిన్న

మార్చే శక్తి ఆ శిలకు ఉంది. అతని భార్య ఆ పరశువేది శిలను రాధాబాయికి ఇచ్చింది. రాధాబాయి తన భర్తతో 'ఈ శిల ఎంతో ప్రభావం గలది' అనీ, పరీషుని భక్తి మీ భక్తి కన్నా గొప్ప అని పరుష వాక్యాలు పలకింది. నామదేవ్ ఆ శిలను నదిలో విసిరి వేశాడు. పరీషా భగవత్ ఆ విషయాన్ని తెలుసుకొని నామదేవ్ పై కోపగించుకున్నాడు. ఆ శిలను పావేవేసి ప్రాంతంలో గాలించగా ఒక పరశువేది శిల బదులు ఎన్నో శిలలు లభించాయి. పరీషభగవత్ ఆశ్చర్యపోయాడు. నామదేవుని ఆధ్యాత్మిక శక్తికి, వైరాగ్యానికి జోహార్లు అర్పించారు. కుటుంబ వ్యవహారాల్లో పాల్గొనడం నామదేవ్‌కు చాలా బాధాకరంగా ఉండేది. భగవాన్ విఠోబా ముందు కూర్చొని భజనలు చేస్తూ, కీర్తనలు గానంచేస్తూ, ఆధ్యాత్మిక విషయాలు చర్చిస్తూ కాలం గడిపేవాడు.

తన ఇరవై సంవత్సరాల వయస్సులో నామదేవ్, జ్ఞానదేవ్ అనే మహాత్ముణ్ణి కలిశారు. తన వెంట తీర్థయాత్రలకు రమ్మని, పవిత్ర ప్రదేశాలు దర్శించుకొమ్మని నామదేవ్‌ను ప్రోత్సహించారు. జ్ఞానదేవ్ వెంట సుమారు ఐదు సంవత్సరాలు తీర్థయాత్రలు చేశాడు. ఆ సమయంలో ఓ గురువును ఎన్నుకోమని జ్ఞానదేవ్ సలహా ఇచ్చాడు. గురువు అనుగ్రహంవల్ల సర్వాంతర్యామి అయిన భగవంతుణ్ణి పొందవచ్చని తన జీవనలక్ష్యాన్ని సాధించవచ్చని బోధించాడు. నామదేవ్ తటపటాయించాడు. మరో గురువును స్వీకరిస్తే విఠోబా నుంచి దూరమైపోతానేమోనని భావించాడు.

ఒక రోజు జ్ఞానదేవ్, గోరా అనే మరో మహనీయుడు నామదేవ్ మొదలగు వారు ఒకచోట చేరి ఉన్నప్పుడు సంపూర్ణ బ్రహ్మజ్ఞానాన్ని పొందని వారెవరని తెలుసుకోమని గోరాను కోరుకున్నారు. అతడు కుమ్మరి జాతివాడు. కుండల నాణ్యత పరిశీలించే వెడల్పాటి చెక్కతో అందరి తలలపై బాదాడు. తనకు దెబ్బ తగిలిందేమోనని నామదేవ్ గట్టిగా అరిచాడు. నామదేవ్‌కు సంపూర్ణ బ్రహ్మజ్ఞానం కలుగలేదని అందరూ ఎగతాళి చేశారు.

ఎంతో బాధకు గురైన నామదేవ్ తనకు కలిగిన అవమానం గురించి విఠోబాకు విన్నవించాడు. తనను ఇంకా సంపూర్తిగా అర్థం చేసుకోలేదని గురువును ఆశ్రయించడం అవసరం అని విఠోబా సలహా ఇచ్చాడు. విసోబా ఖేచర్ అనే వ్యక్తిని గురువుగా స్వీకరించమని ఆదేశించాడు.

జ్ఞానదేవుని శిష్యుడైన విసోబా ఖేచర్ అవంధ్య అనే గ్రామంలో నివసించేవాడు. ఆ గ్రామానికి వెళ్ళిన నామదేవ్ అక్కడ దేవాలయంలో సేద తీర్చుకోవడానికి తలదాచుకున్నాడు.

స్వార్థం అనర్థదాయకం

ఒక వ్యక్తి తన పాదాలను భగవంతుని విగ్రహంపై ఆనించి నిద్రపోవడం గమనించాడు. ఆ వ్యక్తిని నిద్రనుండి లేపి అతడు చేసిన అపరాధానికి దూషించాడు. ఆ వ్యక్తి సాక్షాత్తు విసోభా ఖేచర్. "నన్ను నిద్రనుండి ఎందుకు లేపావు? ఈ సమస్త ప్రపంచంలో భగవంతుడు లేని ప్రదేశం ఉందా ? అయితే నా పాదాలు లేపి ఆ ప్రదేశంలో పెట్టు" అని ఆదేశించాడు. నామదేవ్ ఆ వ్యక్తి పాదాలను కదిపి మరో చోట ఆనించాడు. ఆ ప్రదేశంలో విగ్రహం అగుపడింది. ఈ విధంగా విసోభా పాదాలను ఏ ప్రాంతంలో పెట్టినా ఆ ప్రాంతంలో భగవంతుని విగ్రహం అగుపడింది. ఎంతో ఆశ్చర్యానికి లోనైన నామదేవ్ పరమాత్మ అంతటా ఉన్నాడనీ, అతడు లేని ప్రదేశమే లేదన్న సత్యాన్ని గ్రహించాడు. విసోభా ఖేచర్‌కు సాష్టాంగ ప్రణామంచేసి సంపూర్ణ శరణాగతి చేశాడు. విసోభా, నామదేవ్‌కు ఎన్నో విధాలుగా బోధనలు చేశాడు.

ఓ రోజు నామదేవ్ ఒక చోట కూర్చొని భజనలు చేయసాగాడు. ఒక కుక్క వచ్చి తన మధ్యాహ్న భోజనానికై చేసుకున్న రొట్టెను నోట కరచుకొని వెళ్ళిపోయింది. నామదేవ్ ఒక గిన్నెలో నెయ్యి తీసుకొని ఆకుక్క వెంట పరుగెత్తసాగాడు. "ఓ భగవాన్, నీవు ఎండిపోయిన రొట్టెను ఎలా తినగలవు. ఈ నెయ్యిని తీసుకో. రొట్టె చాలా రుచికరంగా ఉంటుంది" అంటూ ప్రార్థించసాగాడు. ఈ సంఘటనతో నామదేవ్‌కు సంపూర్ణ ఆత్మసాక్షాత్కారం కలిగిందని, సంపూర్ణత్వం కలిగిందన్న విషయం రూఢి అయ్యింది.

నామదేవ్ ఎలాంటి గొప్ప భాష్యాలు వ్రాయలేదు. కాని భగవంతుని పట్ల భక్తి రసం కలిగించే ఎన్నో అభంగాలను రచించాడు. అతని అభంగాలు (కీర్తనలు) దేశవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందాయి.

**నామదేవుని సందేశసారమిది నిరంతరం భగవనామాన్ని స్మరించండి.. అతని నామగానం చేయండి. అతని వైభవాన్ని కీర్తించండి. మీ హృదయంలో భగవంతునిపై ధ్యానం చేయండి. మీ స్వహస్తాలతో భగవంతుణ్ణి సేవించండి. 'అతని' పాదపద్మాలపై మీ శిరస్సును ఆనించండి. కీర్తనలు చేయండి. మీరు మీ ఆకలిదప్పులను మరిచిపోతారు. భగవంతుడు మీ సమీపంలోకి వస్తాడు. మీరు శాశ్వనందాన్ని, అమరత్వాన్ని పొందుతారు".**

నామదేవ్ క్రీ॥శ॥ 1350లో సమాధి చెందారు. నామ్‌దేవ్ వద్ద పనిచేసే జనాబాయి గురించి ప్రస్తావన లేకుంటే నామదేవ్ జీవితం అసమగ్రంగా ఉంటుంది. జనాబాయి నామదేవ్‌ను అత్యంత భక్తితో అనుసరించే వ్యక్తి. నామదేవ్‌కు సేవచేయడం, భగవాన్ విఠోబాను

**మనిషి తెలుసుకున్నది రవ్వంత - తెలుసుకోవలసినది కొండంత**

ప్రశంసిస్తూ కీర్తనలు పాడటం తప్ప ఆవిడకు మరో లక్ష్యం లేదు. ఆమె తన గానంలో ఇలా ప్రార్థించేవి.

**"నేను ఈ ప్రపంచంలో ఎన్ని జన్మలు ఎత్తినా ఫరవాలేదు. కాని భగవంతుడా నా కోరికలను నెరవేర్చు. నేను ప్రతిదినం పండరీపూర్‌ను దర్శించాలి, ప్రతి జన్మలో నామదేవ్‌కు సేవ చేయాలి. నేను పక్షిగా పుట్టినా, కుక్క, పిల్లి, పందిలా జన్మనెత్తినా నేను పండరీపూర్‌ను చూడాలి. నామదేవ్‌ను సేవించాలి. ఇవే నా చివరికోరికలు".**

అది జనాబాయి తత్త్వాన్ని తన లక్ష్యసాధనను తెలియచేస్తుంది. విఠోబా పట్ల ఆమె భక్తి ఎంత తీవ్రంగా ఉంది అంటే ఆమె వృద్ధాప్యాన్ని చేరినపుడు స్వయంగా విఠోబా వచ్చి ఆమె దైనందిన కార్యక్రమాలు నెరవేర్చేవాడు, తన సేవాభావంతో, అనన్య భక్తితో భగవంతునిలో లీనమై పోయింది.

గొప్ప ఆత్మ - జనాబాయి. గొప్ప గురువు - నామదేవ్. ✶

**సమస్యలు ఎదురైనప్పుడు వాటిని అధిగమించాలనే పట్టుదలతో ముందుకు సాగిన వారినే విజయం వరిస్తుంది**

**✶ ✶ ✶**

**జరిగిన దాని గురించి బాధపడేవారు అజ్ఞానులు, జరగవలసిన దాని గురించి ఆలోచించేవారు జ్ఞానులు**

**✶ ✶ ✶**

**నీకోసం జీవిస్తే నీవుగానే వుండిపోతావు, జనం కోసం జీవిస్తే జనం గుండెల్లో నిలిచిపోతావు**

తక్కువ మాట్లాడు ఎక్కువ పని చేయి

# పాహిమాం వినాయకా !

(రాగం - భీంపలాస్ ఏకతాళం)

- వి. గౌరయ్యాచార్యులు

పల్లవి॥ పాహిమాం వినాయకా
పాలింపుమో సదా
పార్వతి పరమేశ తనయ
పాహిమాం పాహి పాహి ॥పాహి॥

1) చ॥ తొలుదొల్తను నీదుపూజ
చేతునయ్య గణనాయక !
ఆదిదేవ లంబోదర
ఆదరించ వేగ రారా ! ॥పాహి॥

2) చ॥ విఘ్నములను బాపుమయా
విఘ్నరాజ విజయదాత
ఏకదంత మమ్మేలగ
ఎలుకవాహన మెక్కి రారా ! ॥పాహి॥

3) చ॥ కరుణారస హృదయ
కామిత ఫలప్రదాయకా !
శరణాగత రక్షక
షణ్ముఖ సోదర రారా ! ॥పాహి॥

4) చ॥ దోషహరణ పాపహరణ
ఫాలచంద్ర గజానన !
దాసదాసవినుత
దాసాను దాస పోషరారా ! ॥పాహి॥

✶

**దేశీయ సమస్యలను దేశంలోనే పరిష్కారం వెదకాలి. ఆచరించినప్పుడు మాత్రమే సిద్ధాంతాలు నిలబడతాయి**

మనం దైవ సృష్టి - ధనం మానవ సృష్టి

# హనుమాన్ చాలీసా - 27

- అను, వ్యాఖ్య : ఆచార్య కసిరెడ్డి

**హిందీ : సబ పర రామ తపస్వీ రాజా ।**
**తినకే కాజ సకల తుమసాజా ॥**

**తెలుగు : తపసియగు శ్రీరామరాజు కార్యమ్ములను**
**పూర్తి చేసినవాడవీవు ధీ బలములను.**

**భావం :** తపస్వి అయిన ఆ శ్రీరామ చంద్రప్రభువు అందరివాడు. ఆయన పనులన్నీ నిర్వర్తించి ఫలితాలు సాధించే వాడవు నీవు కదా హనుమా !

**వ్యాఖ్య :** రాముడు అయోధ్యకేకాదు విశ్వానికే ప్రభువు. ఆయన తపోధనుడు. తపస్సు చేసిన వశిష్ఠ విశ్వామిత్రుల తపోధనాన్ని పొందినవాడు. అరణ్యాల్లో ఉన్న మునులే తాపసులు కారు ; జనకుడు శ్రీరాముని వంటి రాజవంశీయులెందరో తాపసతుల్యులు. యమనియమాలు పాటించి, ధ్యాన నిష్ఠా గరిష్ఠులై ధ్యానయోగులై రాజులైన వారు. సాత్త్వికగుణంతో ఉన్నందున తపస్వీ రాజా అన్నారు తులసీదాసు.

ఆ రామరాజు అందరివాడు. (సబపర). ఆత్మారాముడే శ్రీరాముడు. అందువల్ల కేవలం మానవులలోనే గాక సర్వప్రాణుల్లో ఆత్మగా ఉన్నవాడు. అందరివాడైన ఆ స్వామి కార్యాలన్నీ విజయవంతంగా సఫలీకృతంచేసినది ఆంజనేయ స్వామే.

ఆంజనేయుని ధీశక్తి, బాహుశక్తి రామకార్యానికి తోడ్పడింది. రామకార్యమంటే రాష్ట్ర (దేశ) కార్యం. దేశ ప్రజానీకాన్ని రక్షించడమే, వారు సుఖశాంతులతో ఉండేట్టు చూడడమే రామకార్యం. ఆ కార్యాలు విజయవంతంగా నిర్వహించిన రామదూత ఆంజనేయస్వామి.

సముద్రందాటడం, సీతాదేవిని దర్శించడం, రావణుణ్ణి హడలగొట్టడం, లంకను కాల్చడం, శ్రీరామసుగ్రీవులను కలువడం, సేతు నిర్మాణంలో ప్రధాన పాత్ర వహించడం, రామరావణ యుద్ధంలో వేలాది మంది క్రూర రాక్షసులను అంతంచేయడం, సీతారాముల పట్టాభిషేక సందర్భంగా వారిని తన హృదయంలో చూడడం, లవకుశులను అపూర్వ వాత్సల్య భక్తితో ఆరాధించడం ... ఇవన్నీ శ్రీరామ ప్రభుకార్యాలే. మరి ఆయన హరి ; ఈయన హరుడు. ఇద్దరొక్కరే ! అంతా శివకేశవాద్వైతం. ✶

**త్యాగము అదృష్టమునకు ఆధారము**

ప్రబోధ భారతి

# జీవుడా మేలుకో!

**- బ్రహ్మలీన శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి**

**1) చిత్తశుద్ధిని గలిగియుండన్నా**
**మానసంబున, మురికియేమియు లేకయుండన్నా**
**నిర్మలంబగు నీటియడుగున**
**తేటతెల్లము కానుపించును**
**శుద్ధమైన చిత్తమందున**
**ఆత్మవస్తువు గోచరించును**
**తత్త్వసారము తెలిసికోరన్నా**
**సద్గురుని చెంత, నిజము గనుగొని లాభమొందన్నా !**

ఎడారి ప్రదేశములో మిట్ట మధ్యాహ్నసమయమున నీరు ఉన్నట్లు గోచరించును. వాస్తవముగ అని ఎండమావులే కాని, జలప్రాంతము కానే కాదు. చీకటిలో త్రాడును చూచి పాము అని కేకవేయుట, భయపడుట అజ్ఞానమువలననే. చక్షు రోగికి ఒక చంద్రుడు ఇద్దరు చంద్రులుగా కనపడుట అతని యొక్క దృష్టి దోషమే కాని మరొక కారణము కాదు.

అటులనే జగత్తు, నామరూపములు సత్యవస్తువులుగ తోచుట జనుల అజ్ఞానము వలననేగాని, వాస్తవములుగ జగదాదులు సత్యములుకానే కావు. చిత్తశుద్ధిలేని కారణమున, దృశ్యసంకల్పములు దృఢముగ హృదయమందు నాటుకొని యున్నందున మనో మాలిన్యము వలననే జగత్తు సత్యముగ తోచుచున్నది. కాని మనుజుడు ఏనాడు వివేక విచారణములచే, జ్ఞానబలముచే మనస్సునందలి మురికిని అనగా ప్రాపంచిక వాసనలను, జన్మాంతర సంస్కారములను నిర్మూలించుకొనునో, తక్షణమే అతడు పరమసత్యమగు ఆత్మను దర్శించగలుగును. మరియు దృశ్యభ్రాంతిని సంపూర్ణముగ విడనాడును. అతని చిత్తము స్వచ్ఛమైన జలము యొక్క అడుగుభాగము వలె మహానిర్మలమై ప్రకాశించును. పరిశుద్ధము, పవిత్రము అగు మానసంబున పరమాత్మ స్పష్టముగ గోచరించును.

ఓ జీవుడా ! మురికిని వదలగొట్టుకో. గురుధ్యానము, దైవధ్యానము సలుపు. పుణ్యబలముచే, జ్ఞానశక్తిచే మనస్సు నందలి మురికిని, దుస్సంస్కారములను ప్రక్షాళనము చేసుకో. చిత్తమును అద్దమువలె మహానిర్మలముగ ఒనర్చుకో. హృదయమందున ఆత్మదేవుని గాంచి మోక్ష సుఖమును, బ్రహ్మానందమును అనుభవించు.

**ధర్మము యొక్క నిజమైన అర్థం "ధారణ" (ఆచరణ)**

2. దేవదేవుడు చెంతగలడన్నా
దూరదూరము, పోయిపోయి వెతకుటేలన్నా
పంచకోశములోన వెతకిన
ఆత్మజ్యోతియు కానులించును
ఆత్మజ్యోతియే పరమదేవుడు
సాదరంబుగ మదిని నమ్ముము
తత్త్వసారము తెలిసికోరన్నా
సద్గురుని చెంత, నిజము గనుగొని లాభమొందన్నా !

మానవుడు జన్మించినది తన నిజస్వరూపమును తెలుసుకొనుటకే. అంతియే కాని జడమైన దేహముతో తాదాత్మ్యమై, దానికొఱకే అహోరాత్రులు కృషిసలుపుటకు కాదు. స్వస్వరూప సాక్షాత్కారము కొరకు జనుడు ఆత్మవేత్తలను ఆశ్రయించవలెను. వినయ విధేయతలతో సద్గురువును సేవించవలెను. వారి సద్బోధలను శ్రద్ధాభక్తులతో నాలకించి, నిజజీవితమందు ఆచరణ యందుంచవలెను.

ఆత్మదేవుడు, పరంధాముడు దూరప్రదేశమున లేడు. హృదయమందే దేవదేవుని ధ్యానించి భగవద్దర్శనము నొందవలెను. జపధ్యానవిచారణాదులను అనుష్ఠించుచు అన్నమయాది పంచకోశములను వివేచించి చూచినచో సచ్చిదానంద స్వరూపుడగు పరమాత్మ అంతరమున గోచరించును. ఆత్మజ్యోతిని దర్శించుచు, జగత్తునంతటిని స్వాత్మమయముగ వీక్షించుచు జనులు జన్మసార్థకత నొందవలయును.

ఓ జీవుడా ! ఓ నరుడా ! మేలుకో ! తత్త్వప్రబోధము కొఱకూ సద్గురు పరమాత్మను ఆరాధించు. మోక్షస్వరూపుడగు భగవానుడు దూరప్రాంతమునందో, మరో లోకమునందో గలడని తలంచుట అవివేకమే కాగలదు. దేవదేవుడు హృదయమందే సర్వసాక్షిగా వెలయు చున్నాడు.

జపధ్యానాదులను సలిపి చిత్తమును శుద్ధపరచుకో. ఆత్మవిచారణ గావించు. పంచకోశములను వేరుపఱచుకొని లోన వెలుగుచున్న ఆత్మజ్యోతిని దర్శించు. ఆ జ్యోతియే పరమాత్మ, దేవదేవుడు, ఆత్మస్వరూపమున స్థితిని సంపాదించు. సర్వభూతదయ, వినయము, ప్రేమ మున్నగు మహోన్నత సద్గుణములను కలిగి మహాత్ముడవై చెన్నొందు. తరించు.

★

**పేరు ప్రతిష్ఠల త్యాగమే గొప్ప త్యాగము**

# మహాభారతాంర్గత, కృపాచార్య, ద్రోణాచార్యుల వృత్తాంతము

- హేమలతా బాలసుబ్రహ్మణ్యమ్

కృపాచార్యులు, హస్తినాపుర రాజకుమారులైన కౌరవ పాండవేయులకు ఉపాధ్యాయుడు. ఈయన సప్తచిరంజీవులలో ఒకడు. ఈయన జన్మవృత్తాంతము మహాభారతములో ఇలాగున్నది.

ఈయన శరద్వంతుడనే మహర్షి పుత్రుడు. ఈ శరద్వంతుడు జన్మించినప్పుడే బాణసమూహములతో జన్మించెను. అందువలన అభిమానవిద్య ధనుర్వేదమాయెను. ఒకానొకప్పుడు ఈయన ఘోర తపమాచరించుచుండగా దేవేంద్రుడు ఈయన తపస్సును భంగమొనర్చుటకై "జానపది" యను ఒక అప్సరసను పంపగా ఆమె శరద్వంతుని ఆ శ్రమమునకు విచ్చేసి తన అందచందములు, అంగసౌష్ఠవముతో మోహింపచేయగా అప్పుడు కామవశుడైన ఆ మహర్షికి తెలియకుండనే అతని రేతస్సు స్ఖలనము కాగా, అది ఒకరెల్లు దుబ్బునందు పడగా తక్షణమే, ఆ ప్రదేశమున ఒక పుత్రిక, ఒక పుత్రుడును ఉదయించిరి. వారప్పుడు నామరహితులై అనాథశిశువులవలె పడియుండిరి. ఆ సమయములో అప్పటి పరిపాలకుడైప పాండవ ధార్తరాష్ట్రుల ముత్తాతయయిన శంతన మహారాజు వేటకురాగా, ఆ కవలలను జూచి వీరు ఋషి సంతతులై యుండవచ్చునని ఊహించి కృపతో తన వెంట తీసుకొనిపోయి వారిరువురికి కృపాచార్యుడు, కృపి యని పేరు పెట్టెను. ఇంతలో ఆ కవలల జన్మకారకుడైన శరద్వంతునికి ఈ విషయమంతయు తెలియగా ఆయన హస్తినకు వచ్చి శంతనుని కలిసి తన సంతానమునకు నామకరణాదులనుచేసి అటు తరువాత ఉపనయనాది సంస్కారములు కూడ చేసి కృపుని ధనుర్వేద విశారదునిగావించెను. అందువలననే ఆయన కౌరవ పాండవేయులకు ప్రథమ గురువాయెను.

ఇప్పుడు ద్రోణుని వృత్తాంతము. ఈయన భరద్వాజ మునీంద్రుని పుత్రుడు. ఆయోనిజుడు. ఈయన తల్లి "ఘృతాచి" యను అప్సరకన్య. అనగా ఒకప్పుడు భరద్వాజుడు "ఘృతాచి" యను దేవాంగనను చూచి మోహితుడై వీర్యస్ఖలనము కాగా, ఆ వీర్యమును ఒక

ద్రోణమునందు (అనగా యజ్ఞములలో ఉపయోగించే దొప్పలాంటిది) నుంచగా దాని నుండి ద్రోణుడు జన్మించెను. అనగా ఆ ద్రోణపాత్ర నుండి జన్మించినాడు కనుక అతనికి ద్రోణుడనే పేరు కలిగెను.

ఇదే సమయములో పాంచాలదేశమును "పృషతు" డనే రాజు పరిపాలించుచుండగా అతడనపత్యుడుగా నున్నందువలన సంతానము కొఱకు ఘోర తపమాచరించుచుండగా అదే వనములో ఒక దేవాంగను పుష్పాపచయము చేయుచుండగా ఈ రాజర్షి ఆమెను చూచి మోహితుడు కాగా రేతఃపతనమాయెను. దానిని చూచిన ఆ రాజర్షి తన పాదములతో మట్టిని తీసి దానిని కప్పెను. కాని అంతలోనే దాని నుండి ఒక బాలకుడు జన్మించగా అతడే మరుద్గణాంశముగా జన్మించిన ద్రుపదుడాయెను.

ఇలా వుండగా పృషతుడు భరద్వాజులిరువురు అత్యంత స్నేహితులగుటవలన పృషతుడు తన పుత్రుడైన ద్రుపదుని తీసుకొని విద్యాభ్యాసము కొఱకు భరద్వాజ ఆశ్రమమందు వదలెను. అచ్చటనే భరద్వాజ పుత్రుడైన ద్రోణునికి రాజకుమారుడైన ఈ ద్రుపదునికి మైత్రి కుదిరెను. భరద్వాజుడు, తన మిత్రుడైన "అగ్నివేశుడ"నే మహర్షి వద్దకు ద్రుపద ద్రోణులిరువురిని విద్యాభ్యాసము కొఱకు పంపగా వారిరువురు సర్వవిద్యాపారంగతులు కాగా, ద్రుపదుని తండ్రి తన కుమారుడైన ద్రుపదుని తీసుకొని పాంచాలదేశమునకు వెళ్ళెను. ఇలాగే ద్రోణుని విద్యాభ్యాసము కూడ పూర్తికాగా తండ్రియైన భరద్వాజుని ఆజ్ఞాపాలనము చేయుటకొఱకు ధార్తరాష్ట్రుల కులగురువైన కృపాచార్యుని సోదరియైన కృపిని వివాహము చేసుకొనగా వారిరువురికిని ఒక కుమారుడు కలిగెను. అతడే "అశ్వత్థామ". సప్త చిరంజీవులలో ప్రథముడు. అతని కాపేరు వచ్చుటకు కారణమేమనగా అతడు జన్మించగనే అశ్వము వంటి కంఠధ్వని కలిగి రోదించుటవలన ఆ పేరు కలిగెను.

ద్రోణుడాసమయములో అతి దీన స్థితిలో నుండి పేదరికముననుభవించుచుండెను. ఎవరి వద్దను సేవ చేయుటకిష్టపడక కందమూలాదులతోనే కాలము గడుపుచుండ ఒకనాడు అశ్వత్థామ తన తోటి బాలురతో నాడుకొనుచుండగా వారందరు ఆ సమయమున ఆవుకావలెనని, తల్లిని వేధించగా ఆ తల్లి పిండి పాలను తయారుచేసి యివ్వగా ఆ కుమారుడు సంతోషముతో గంతులు వేయుచు తన మిత్రుల యెదుట త్రాగుచుండెను. దీనిని చూచిన ద్రోణుని మనస్సు మిక్కిలి తల్లడిల్లిపోయెను. తనకు ఒక్క ధేనువు వుంటే, తనకీ బాధలుండవు కదాయని

**మంచి పనులు వెంటనే చేయి, కాలం నీకోసం ఆగదు**

అనుకొని ఎంతో మందిని ఒకే ఒక గోవును యాచించెను. చివరగా గురువైన పరశురాముని కూడ యాచించెను. అప్పుడా పరశురాముడు తానింతకు పూర్వమే తన సర్వస్వమును పంచినట్లును ధనమునకు బదులు శస్త్రములన్నింటిని దానము చేసెను.

అప్పుడా ద్రోణుని తన మిత్రుడైన పాంచాలరాజు ద్రుపదుడు చెప్పిన మాట జ్ఞాపకమునకు వచ్చెను. అదే మన "మిత్రుమా ! నాకెప్పుడు పాంచాల రాజ్యము వచ్చునో, అప్పుడు నా రాజ్యలక్ష్మి నీకు కూడా భోగ్యము కాగలదు" అని ప్రమాణముచేసి చెప్పె దాని నాధారముగా చేసుకొని ద్రుపదుని దగ్గరకు వెళ్ళి. ఆవాక్కులను స్మరణకు తెచ్చెను. కాని ప్రస్తుతము ద్రుపదుడు సర్వసంపత్సమన్వితుడు ; ద్రోణుడు దరిద్రుడు తానేమో మహారాజు. ద్రోణుడొక యాచకుడు. అనగా ఆ వాక్కులతనికి జ్ఞాపకమునకొచ్చినను ద్రోణుని అనేక మాటలతో అవమానించెను (ఈ విధముగా). అదేమనగా, **"స్నేహమనునది సరిసమానులకే గాని అసమానులకు కలుగదు. ఒక ధనవంతునితో ఒక దరిద్రునకు ఒక విద్వాంసునితో ఒక మూర్ఖునకు ఒక శూరునితో ఒక భీరువునకు సఖ్యము ఎలా కలుగును. మన ఇరువురి మధ్య స్నేహమనునది అసంభవము. నీ వింతదూరము వచ్చినావు. కనుక ఈ రాత్రికి భోజనమిచ్చెదను"** అని చెప్పెను. ద్రోణునకీ మాటలు శల్యములవలే గ్రుచ్చుకొనగా దు:ఖముతో హస్తినకు తిరిగి వచ్చెను. ఎలాగైనను ద్రుపదుని మీద పగతీర్చుకొనవలెనని తనకు తానే ప్రతిజ్ఞ చేసుకొనెను.

ఇలాగుండగా ఒకనాడు ఆ పాండవ ధార్త రాష్ట్రులు బంతులాట ఆడుకొనుచుండగా ఆ బంతి ఒక నూతిలో పడగా ఆ రాజకుమారులు ఎన్ని ప్రయత్నములు చేసినను బంతిని వెలుపలికి తీయలేకపోయిరి. దీనినంతటిని చూచుచున్న ద్రోణుడు వారితో "నేను బంతిని తీసియిచ్చెదను. మీరు నాకు కావలసిన భిక్షను యిచ్చెదరా ?" అని అడిగెను. అప్పుడు పాండవాగ్రజుడైన యుధిష్ఠిరుడు ఆ ప్రశ్నలోని అంతరార్థమును గ్రహించి ద్రోణునితో "ఆర్యా! తమరు మా ఉపాధ్యాయులగు కృపాచార్యుల అనుమతిని పొంది శాశ్వతమైన భిక్షను స్వీకరింపుడు" అని చెప్పెను.

తరువాత ద్రోణుడు బంతిని తీసి వారికిచ్చెను. ఈ విషయమంతయు పితామహుడైన భీష్ముని వీనులందు పడగా ఆయన ద్రోణుని సమీపించి ఆయన వృత్తాంతమంతయు తెలుసుకొని కురురాజ కుమారులందరికిని శస్త్రాస్త్రసహితములైన ధనుర్విద్యనంతయు నేర్పించమని ప్రాధేయపడెను. ఒక శుభ ముహూర్తమున రాజకుమారులందరును విలువిద్యను నేర్చుకొనుటకై గురుపాదాభివందనము లాచరించి శిష్యులైనారు.

**మనసుని అణచకు, మార్చుకో**

ఈ విధముగా విద్యార్థుల విద్యాశాఖలు పూర్తియయినవి. అనగా రథమ యుద్ధమందు ధర్మజుడు, గదాయుద్ధమున భీమదుర్యోధనులు, ఖడ్గ యుద్ధమందు నకుల సహదేవులు అర్జునుడు ధనుర్విద్యతో సహ సర్వయుద్ధవిద్యలందును ఉత్తీర్ణుడై సర్వధనుర్ధారియను పేరు పొందెను. అటుపిమ్మట కురుకుమారులు అస్త్రవిద్యాప్రదర్శనము జరిగిన తరువాత గురుదక్షిణ ప్రసంగమురాగా ఆచార్యుడైన ద్రోణుడు తనకు గురుదక్షిణగా పాంచాల రాజైన ద్రుపదుని పట్టి తన పాదములచెంత పడవేయుటను కోరుకొనెను. వెంటనే ధార్తరాష్ట్రులు ప్రథమముగా బయలుదేరిరి. వారినందరిని ద్రుపదుడు ఓడించి తరిమికొట్టెను.

దీనిని చూచిన అర్జునుని రథము గురుదక్షణకై కదలినది. అతడు గురువర్యులకు వందన మాచరించి వారి ఆశీస్సులను అందుకొని అస్త్ర శస్త్ర సమేతుడై భీముడు సేనానాయకుడు గాను నకుల సహదేవులు చక్రరక్షకులుగాను నుండగా ద్రుపదుని మీదికి యుద్ధమునకేగి అతనిని ఓడించి విజయుడై గురువునకు దక్షిణగా సమర్పించెను.

అప్పుడు ద్రోణుడు పాంచాల రాజునకభయమిచ్చి ఇలా చెప్పెను. "మహారాజా ! మన మిరువురుము బాల్య మిత్రులమని తెలిసియు నన్ను అవమానించితివి. అనగా రాజుకాని వాడు రాజగు వానితో సఖ్యము చేయకూడదని విశ్వసించి ప్రస్తుతము రాజ్యవిహీనుడవైతివి. అందువలన నీ పాంచాల రాజ్యమును రెండుగా విభజించి, ఒక భాగము నీకును (అనగా గంగకు దక్షిణ భాగము ద్రుపదునకు), ఉత్తర భాగమునకు తాను రాజాయెను. ఈ విధముగా అర్జునుని ఆచార్య దక్షిణ పూర్ణమాయెను.

ఆ తరువాత కొంత కాలముగడువగా పాండవులను కౌరవులు మాయాద్యూతము నందోడించి, 12, సం॥లు వనవాసము ఒక సంవత్సరము అజ్ఞాతవాసములయిన తరువాత సంధికుదరక మహాభారత యుద్ధము మొదలు కాగా భీష్ముడు శరతల్పగశుడు కాగా ద్రోణుడు కౌరవ సేనానాయకుడాయెను. అతని ప్రతాపము వర్ణించుటకు వీలుకాకుండెను. అతడు మృత్యువాత పడినగాని మరెవ్వరు అతనిని జయించలేరు. ఆయన మరణించవలెనంటే ఆయన ఎవరిని పరిపూర్ణముగా విశ్వసించినాడో అతని నోటి నుండి తనకప్రియమగు వాక్కును వింటే వెంటనే అతడు శస్త్ర సన్యాసము చేయును. అలా శస్త్రత్యాగయైతేనే అతనిని ఎవరైనను చంపగలరు. ఇలాంటి ద్రోణ మరణము కొరకే ద్రుపదుడు యజ్ఞము చేయగా ద్రుష్టద్యుమ్నుడు అనే కుమారుడు యాగాగ్ని నుండి జన్మించెను. దుష్టద్యుమ్నుని జన్మ. ద్రోణమరణము కలిసేటట్లు శ్రీకృష్ణుడు ఒక విచిత్ర సంఘటనను కల్పించెను. శ్రీకృష్ణుడు ధర్మజుని సమీపించి "ధర్మరాజా!

**విజయాన్ని ధనంతో కొనలేము - నిరంతర కృషితో సాధించగలము**

ద్రోణునికి అతని పుత్రుడైన అశ్వత్థామయనిన అధికప్రియము ; అదే విధముగా ధర్మజుడంటే అధికవిశ్వాసము కలదు" అందువలన "అశ్వత్థామ మరణించెనని" ఒకే ఒక అసత్యవచనమును నీనోట పలికితే, ఆయన శస్త్ర సన్యాసము చేయును. అప్పుడాయనను దుష్టద్యుమ్నుడు వధించగలడు" అని చెప్పెను. ధర్మజుడు ఆ వచనములను ఒప్పుకొనలేదు. చివరకు అందరు కలిసి ఆయనను ఒప్పించిరి. కడకు ధర్మజుడారణరంగములో "అశ్వత్థామ హత:" అని గట్టిగా చెప్పి (అదే సమయములో భీముడు రణరంగములో అశ్వత్థామ అని పేరుగల ఏనుగును చంపెను) "కుంజర:" అని మెల్లగా చెప్పెను. ఆ శబ్దములను అనగా తన కుమారుడు మరణించినాడనే శబ్దములు సత్యవాక్పరి పాలకుడైన ధర్మజుని నోటి నుండి వెలువడగానే దానిని విన్న ద్రోణుడు ఆ రణరంగ మధ్యలో తన అస్త్ర శస్త్రములను త్యజింపగా అదే సమయమునకుగాను వేచివున్న ధ్రుష్టద్యుమ్నుడు ద్రోణుని శిరస్సును ఖండించెను. అప్పుడా ద్రోణుని శరీరము నుండి ఆయన ఆత్మ జ్యోతిస్వరూపమై శ్రీకృష్ణునిలో కలిసెను.

ఈ విధముగా ద్రోణాచార్యులు విప్రుడై యుండియు క్షత్రియోచితములైన ధనుర్విద్యా పారంగతులై తను ఆదరించిన కురువంశము కొఱకు తన ప్రాణములను అర్పించిన ధర్మజీవి. ధన్యులు ; ఆచార్యవర్యులు.

★

శుభం భూయాత్

**అభిమానించటం, ఆరాధించటం రెండూ వేరు వేరు.**
**ఇతరులను గౌరవించటం అభిమానించటం మంచిది.**
**ఆరాధించటం మంచిది కాదు.**

★ ★ ★

**ఒక ఆశయంకోసం, ఒక ఆదర్శంకోసం, ఒక లక్ష్యంకోసం,**
**ఒక గమ్యంకోసం, ఒక సిద్ధాంతంకోసం, నిరంతరం**
**శ్రమించటమే విజయ రహస్యం**

★ ★ ★

**జరిగిన విషయాల గురించి ఆవేదనపడుతూ, రేపటి**
**విషయాల గురించి ఆందోళన పడుతూ, ఈరోజు**
**ఆనందాన్ని పోగొట్టుకోకండి**

మధుర స్వభావులే మహానుభావులు

# శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం

*(గత సంచిక తరువాయి)*

సంకలనకర్త : శ్రీ సంకేపల్లి రాజమల్లారెడ్డి నామార్థం : ఆచార్య కసిరెడ్డి

**మహా బుద్ధిర్మహా వీర్యో మహాశక్తిర్మహాద్యుతిః ।**
**అనిర్దేశ్యవపుః శ్రీ మానమేయాత్మా మహాద్రి ధృక్ ॥ (19)**

**173) మహాబుద్ధిః** – గొప్ప బుద్ధిగలవాడు, బుద్ధిమంతులలో కెల్ల బుద్ధిమంతుడు

**174) మహావీర్యః** – ప్రపంచ ఉత్పత్తికి కారణమైన మహావీర్యశక్తి ఉన్నవాడు

**175) మహాశక్తిః** – గొప్ప శక్తి సామర్థ్యాలున్నవాడు

**176) మహాద్యుతిః** – గొప్ప జ్యోతిస్సు కలవాడు, స్వయంజ్యోతి, స్వయం ప్రకాశుడు

**177) అనిర్దేశ్యవపుః** – సాధకులకు మాత్రమే తెలియదగిన శరీరము కలవాడు. నిర్దేశించుటకు శక్యము కానిదని అర్థము.

**178) శ్రీమాన్ః** – ఈశ్వరత్వమనే సమగ్ర శ్రీత్వము కలవాడు

**179) అమేయాత్మాః** – ఒక పరిమితిలో నిర్ణయించనలవి కాని బుద్ధికలవాడు

**180) మహాద్రిధృక్** – మందరము, గోవర్ధనము తదితర పర్వతాలను ధరించినవాడు

**మహేశ్వాసో మహీభర్తా శ్రీనివాస సతాంగతిః ।**
**అనిరుద్ధః సురానందో గోవిందో గోవిదాంపతి ॥ (20)**

**181) మహేశ్వాసః** – మహాబాణాన్ని ఎంత దూరమైనా విసరేవాడు

**183) శ్రీనివాసః** – లక్ష్మికి నివాసమైనవాడు (శ్రీవక్షాంకుడు)

**184) సతాంగతిః** – సజ్జనులకు ఆశ్రయమైనవాడు. మార్గము చూపించేవాడు

**185) అనిరుద్ధః** – ఎవరిచేత అడ్డగించబడనివాడు

**186) సురానందః** – దేవతలను ఆనందపరచేవాడు

**187) గోవిందః** – భూమిని తిరిగి పొందినవాడు. గోవులకు ఇంద్రుడైనవాడు

**188) గోవిదాంపతిః** – వాక్కు తత్త్వము తెలిసిన గోవిదులైన వారిని విశేషించి రక్షించేవాడు

**మరీచిర్దమనో హంసః సువర్ణో భుజగోత్తమః ।**
**హిరణ్యనాభః సుపతాః పద్మనాభః ప్రజాపతిః ॥ (21)**

**మంచితనాన్ని మించిన సంపద లేదు**

**189) మరీచిః** – తేజస్సుగలవాడు ; సూర్యులలో ఒకడు

**190) దమనః** – తన కర్తవ్యాలను నిర్వర్తించనివారిని యముడై దమింపజేస్తాడు

**191) హంసః** – నేనే ఆ పరమాత్మ అని తాదాత్మ భావనతో ఉన్నవారికి సంసార భయాన్ని దూరం చేస్తాడు.

**192) సువర్ణః** – అందమైన ధర్మాధర్మ రూప వర్ణములున్నవాడు

**193) భుజగోత్తమః** – భుజగాలలో ఉత్తముడు

**194) హిరణ్యనాభః** – బంగారం వలె శుభాన్ని కలిగించే నాభి ఉన్నవాడు

**195) సుతపాః** – లోకానికి శుభం కలిగించే తపస్సు కలవాడు (చేసేవాడు)

**196) పద్మనాభః** – పద్మంలాగా వర్తులమైన నాభి ఉన్నవాడు

**197) ప్రజాపతిః** – ప్రజలకు పరమాత్మే పతి (తండ్రి)

**అమృత్యుః సర్వదృక్సింహః సంధాతా సంధిమాన్ స్థిరః ।**
**అజోదుర్మరణః శాస్త్రా విశ్రుతాత్మా సురారిహాః ॥ (22)**

**198) అమృతః** – వినాశనం లేనివాడు, వినాశన హేతువైన జన్మాది రూపలక్షణాలు లేనివాడు

**199) సర్వదృక్** – ప్రాణుల కృతాకృత కర్మలను చూచే సర్వదృష్టి ఉన్నవాడు

**200) సింహః** – దుష్టులను హింసించేవాడు

**201) సంధాతాః** – జీవులను వారి వరి కర్మఫలాలలో సంధిస్తుంటాడు

**202) సంధిమాన్** – కర్మఫలాలతో జరిగే సంధి కూడ విష్ణువే

**203) స్థిరః** – ఎల్లప్పుడు ఒకే రూపంతో ఉండేవాడు

**204) అజః** – భక్తుల హృదయాలలోనికి పోయేవాడు. దుష్టులను దూరంగా విసరేవాడు

**205) దుర్మర్షణః** – దానవాదులచే ఎంత శ్రమచే కూడా సహించబడడానికి శక్యుడు కాడు

**206) శాస్త్రా** – శ్రుతిస్మృత్యాదులతో అందరినీ శాసించేవారు

**207) విశ్రుతాత్మా** – సత్యజ్ఞానాదులను ఆత్మతత్వాన్ని విశేషంగా శ్రవణం చేసినవాడు

**208) సురారిహా** – దేవతల శత్రువులను చంపేవాడు

*(సశేషం)*

**మనసుకు హత్తుకునేలా మాట్లాడేవారు కొందరు. మనసు నొచ్చుకునేలా మాట్లాడేవారు ఇంకొందరు. అందరి మధ్యసాగే జీవన ప్రయాణమే జీవితం**

**సేవించకు మద్యం – జీవితాన్ని చేయునది ఛిద్రం**

# సతీపతుల చతుర సంభాషణ

సేకరణ : ఆకుల రామయ్య

**భర్త, భార్యతో అంటాడు :-**

**పర్వత శ్రేష్ఠ పుత్రిక పతివిరోధి**
**అన్న పెళ్లాము అత్తను గన్న తండ్రి**
**ప్రేమతోడుత గన్నట్టి పెద్దబిడ్డ**
**సున్నమిప్పుడు తేగదే సన్నుతాంగి !**

**భావం :-** పర్వత పుత్రిక పార్వతీదేవి. ఆమె పతి శివుడు. శివుని విరోధి మన్మథుడు. మన్మథుని అన్న బ్రహ్మ. బ్రహ్మ పత్ని సరస్వతి. సరస్వతి అత్త లక్ష్మీదేవి. లక్ష్మి తండ్రి సముద్రుడు. సముద్రుని పెద్ద బిడ్డ జ్యేష్ఠాదేవి (దరిద్ర దేవత). ఓ జ్యేష్ఠాదేవి, తాంబూలములోని కాస్త సున్నము తీసుకురా, అంటాడు భర్త, భార్యతో.

**భార్య జవాబు :-**

**శతపత్రంబుల మిత్రుని**
**సుతుజంపినవాని బావ సూనుని మామన్**
**సతతము తలపై దాల్చెడి**
**సుతువాహన వైర వైరి సున్నంబిదుగో !**

**భావం :-** శతపత్రంబుల మిత్రుడు సూర్యుడు. సూర్యుని మిత్రుడు కర్ణుడు. కర్ణుని జంపినవాడు అర్జునుడు. అర్జునుని బావ కృష్ణుడు. కృష్ణుని కొడుకు మామ చంద్రుడు. చంద్రుని తలపై దాల్చినవాడు శివుడు. శివుని కొడుకు వినాయకుడు. వినాయకుని వాహనము ఎలుక. ఎలుకకు వైరి పిల్లి. పిల్లికి వైరి కుక్క. ఓ కుక్కా, ఇదుగో సున్నం తీసుకో అన్నది భార్యామణి, చమత్కారంగా, ప్రతీకారంగా.

✶

**ఎక్కువ కోరికలే సమస్యలకు మూలం**

# ధ్యాన శ్లోక అంతరార్థం

**సేకరణ - జమదగ్ని**

**శ్లో॥ శాంతాకారం భుజగశయనం, పద్మనాభం సురేశం,**
**విశ్వాధా(కా)రం గగన సదృశం, మేఘవర్ణం శుభాంగం**
**లక్ష్మీకాంతం కమలనయనం, యోగి హృద్ధ్యాన గమ్యం**
**వందే విష్ణుం భవభయహరం, సర్వలోకైకనాథం ॥**

మన గృహాల్లో ఏ శుభకార్యం జరిగినా, ఏ వ్రతం జరిగినా పఠించే ముఖ్యమైన ధ్యాన శ్లోకం ఇది. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువును ధ్యానించే శ్లోకం. మన పూర్వీకులు మనకందించిన ప్రతివాక్యం వెనుక, ప్రతి శ్లోకం వెనుక, ప్రతి మంత్ర వెనుక ఓ అంతరార్థం ఉంటుంది. పై ధ్యాన శ్లోక అంతరార్థం మనం తెలుసుకుందాం.

ఈ ధ్యాన శ్లోకంలో సృష్టిక్రమం, సృష్టిని పాలించే ఈశ్వర స్వరూపం ఒక చక్కని క్రమ పద్ధతిలో నిబద్ధించారు.

**శాంతాకారం :** సృష్టికి పూర్వం ఈ జగమంతా శాంతస్థితిలో ఉన్నది. శాంతం, శమనం అంటే అన్నీ లయించిన స్థితి. మహావృక్షం బీజంలో లీనమైట్లుగా, సర్వజగతి పరమాత్మ యందే లీనమైనఉన్న స్థితి. శాంతి – ఏవికారములేని పరిపూర్ణత్వాన్ని కూడా ఈ శబ్దం తెలియజేస్తుంది. శాంతమే తన స్వరూపంగా కలిగిన పరమాత్మ.

**భుజగశయనం :** భుజగశయనుడు... అనంతకాల తత్త్వమే అనంతుడు, ఆది శేషువు, భుజగము. ఈ కాలానికి ఆవల కాలాన్ని అధిష్టించిన ఈశ్వరుడే భుజగశయనుడు. కాలానికి లొంగిఉన్నవి లోకాలు. కాలాతీతుడు, కాలంద్వారా జగతిని శాసించే భగవానుడు కాలభుజగశయనుడు.

**పద్మనాభం :** సృష్టికి తగిన కాలాన్ని అధిష్ఠించిన నారాయణుని సంకల్పం మేరకు, సృష్టి బీజాల సమాహారరూపమైన పద్మం, ఆ నాభీకమలం నుండి ఆవిర్భవించింది. సృష్టిగా విచ్చుకుంటున్న బీజస్వరూపమే పద్మం. దానికి నాభి (కేంద్రం) విష్ణువే. అందుకు ఆయన “పద్మనాభుడు”.

**అసాధ్యాన్ని సుసాధ్యం చేయుటయే ఉత్తమ లక్షణం**

**సురేశం :** విశ్వపు తొలిరూపమైన ఆ పద్మమందు విష్ణుశక్తియే సృష్టికర్తగా, బ్రహ్మగా వ్యక్తమవుతుంది. నలువైపులా దృష్టిని ప్రసరించి తన నుండి జగన్నియామక శక్తులైన వివిధ దేవతలను వ్యక్తీకరించాడు. బ్రహ్మ. జగతికి మేలు(సు) కలిగించే వారే సురలు. ('సు') అంటే మేలు, రలు అంటే కలిగించువాడు. 'సు-రలు' మేలును కలిగించు వారలు సురలు).

ఈ దేవతాశక్తులతో విశ్వమంతా నిర్మితమయ్యింది. నిజానికి దేవతా శక్తులు స్వతంత్రులు కారు. ఆ శక్తులన్నీ ఆది మూలమైన వాసుదేవుని కిరణాలే. అందుకే ఆసురులందరికీ తానే నియమామకుడై 'సురేశుడు' అయ్యాడు.

**విశ్వధా(కా)రం :** కనిపిస్తున్న విశ్వాన్ని నియమించే సూక్ష్మ శక్తులు "సురలు". వారితోపాటు విశ్వానికి సైతం ఆధారమై ఉన్న చైతన్యం ఆ వాసుదేవుడు. సమస్తమునకు ఆధారమై ఉన్నందున అతడే 'విశ్వాధారుడు'. కనిపించే జగమంతా ఆయన చైతన్యంతో నిండి ఉన్నందున అతడే 'విశ్వాకారుడు' కూడా.

నదిలో అలలన్నిటికీ జలమే 'ఆధారం'. అలల 'ఆకారం' అంతా జలమే. జలం అలలకు ఆధారమై, ఆకారమై ఉన్నట్టే, విశ్వాధారుడై, విశ్వాకారుడై పరమాత్మయే ఉన్నాడు.

**గగనసదృశం :** ఇది ఎలా సంభవం ? ఆకాశంలో వ్యక్తమయ్యే సమస్తము నందు ఆకాశమే ఉన్నది. సమస్తమూ ఆకాశమునందే ఉన్నది. అదేవిధంగా ఆకాశంతో సహసమస్త విశ్వము ఎవరి యందు, ఎవరిచే వ్యాప్తయై ఉన్నదో అతడే పరమాత్మ. అందుకే ఆయన 'గగన సదృశుడు' (గగనం వంటివాడు). ఇదే భావాన్ని 'ఆకాశాత్ సర్వగతః సుసూక్ష్మః' అంటూ ఉపనిషత్తు ప్రకటిస్తోంది. ఇది నిరాకారుడైన పరమేశ్వరుని తెలియజేస్తుంది.

**మేఘవర్ణం :** నిరాకారుడై సర్వవ్యాపకుడైన ఆ పరమాత్మయే తన లీలాశక్తితో భక్తులను అనుగ్రహించడానికై దివ్యమంగళ విగ్రహుడై సాకారుడయ్యాడు. ఆ సాకారం 'మేఘవర్ణం' (మబ్బువన్నె)గా ఉన్నది.

**శుభాంగం :** మేఘం నీటితో నిండి తాపాన్నీ, దాహాన్ని పోగొడుతుంది. అదేవిధంగా కరుణారసంతో నిండిన విష్ణుమేఘం, సంసార తాపత్రయాన్ని పోగొట్టి, జ్ఞానదాహాన్ని తీర్చుతున్నది. అందుకే అది నీలమేఘ శ్యామం. ఆ శ్యామల వర్ణదేహంలో ప్రత్యంగమూ శుభమే. ప్రాపంచిక దేహాలు ప్రకృతిదోషాలతో కూడి ఉంటాయి కనుక అవి అశుభరూపాలే. కానీ, స్వామి దాల్చిన విగ్రహంలో అవయవాలు శుభస్వరూపాలు.

తలిచేవారికి శుభాలు కలిగించే స్వభావంతో దివ్య మంగళ, స్వరూపంగా భాసిస్తున్నాడు భగవానుడు. అందుకే ఆయన రూపం 'శుభాంగం'.

**సహనం సముద్రం కన్నా పెద్దది**

**లక్ష్మీకాంతం :** ప్రపంచాన్ని పోషించే ఐశ్వర్యాలన్నీ ఆయనను ఆశ్రయించుకున్నాయి. ఐశ్వర్యాల అధిదేవత ఆయననే చేరి ఆయన సంకల్పానుగుణంగా ప్రవర్తిస్తున్నది. అందుకే ఆ శుభస్వరూపం 'లక్ష్మీకాంతం'.

**కమలనయనం :** ఐశ్వర్యదేవతకు ప్రీతికరం, కమలములవలె విచ్చుకున్న సూర్యచంద్రకాంతులతో జగతిని గమనిస్తున్న కరుణామయ దృష్టిగల భగవానుడు 'కమలనయనుడు'.

**యోగి హృద్ధ్యానగమ్యం :** ఇటువంటి విష్ణుతత్త్వం, స్వరూపం అందరూ అందుకోలేరు. యోగులు మాత్రమే ఏకాగ్రమైన దృష్టితో, ధ్యానంద్వారా తమ హృదయాలలో దర్శించగలగుతున్నారు. ఆ కారణం చేతనే అతడు 'యోగి హృత్ ధ్యాన గమ్యుడు'.

**వందే విష్ణుం భవభయహరం :** విశ్వమంతా వ్యాపించిన పరమేశ్వరుడు కనుక విష్ణువు. ఈ తత్త్వాన్ని గ్రహించి శుభాంగాన్ని ధ్యానించేవానికి ఈ సంసారంలో భయాలు తొలగి, అవిద్య నశిస్తుంది. అందుకే ఆ స్వామి 'భవభయహరుడు'.

**సర్వలోకైకనాథమ్ :** సర్వలోకములకు ప్రధానమైన నాథుడు అతడే 'సర్వలోకైకనాథుమ్'. 14 నామాలతో "విశ్వానికి, విష్ణువునకు" ఉన్న అభిన్న సంబంధాన్ని ఈ శ్లోకం స్పష్టపరుస్తోంది.

ఒకే శ్లోకంలో విశ్వానికి పూర్వస్థితి నుండి సృష్టి స్థితులను కూడా నిర్వహిస్తున్న భగవత్ తత్త్వాన్ని స్పష్ట పరచడం ఆర్షదృష్టి వైభవం.

ఇంత స్పష్టంగా పరమేశ్వరుడు గొప్ప తనాన్ని, ఆయనలోని సాకార, నిరాకార తత్త్వాలను తెలియజేస్తూ యోగ పూర్వక ధ్యానం ద్వారా మనహృదయాల్లోనే ఆయనను దర్శించగలమనే సాధనా రహస్యాన్ని కూడా ఈ శ్లోకం అందిస్తుంది. అర్థస్ఫూర్తితో పఠిస్తే దీనిలో పరిపూర్ణ పరమేశ్వర తత్త్వాన్ని సులభంగా అందుకోగలం. ఇలా విశ్లేషిస్తే – ధ్యాన శ్లోకాలలో విశ్వనిర్వాహక, విశ్వేశ్వర విజ్ఞానాన్ని మరింతగా తెలుసుకోవచ్చు.

(బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మగారి సౌజన్యంతో) ✶

**నూటికి తొంబైతొమ్మిది మంది ఇతరులను**
**పరిశీలించటంలోనే మునిగిపోతారు.**
**ఒక్కరు మాత్రమే స్వయం కృషితో**
**విజయాన్ని సాధిస్తారు.**

**ఆవేశపూర్వక నిర్ణయాలు అనర్థాలను తెస్తాయి**

# CHILDREN OF GOD

**- Swami Chidananda**

Beloved and blessed children of the Divine !

You must be like the wind, not being influenced in any manner by anything good or bad. The wind always maintains its status. It is always Nitya Shuddha, Nity-Nirmala, Nirguna, Nirvikaara. It passes over a clean place like a playground or a tennis court or a field. It remains clean, pure and swift. It passes over a foul smelling place, the smell comes along with it for a little while, and once again it attains its absolute pure attributeless state, leaving the odour behind. When it passes over a garden full of flowers, it becomes filled with fragrance, and inhaling the fragrant breeze one says, "Ah! How nice !" and that also will be left behind. Like this, it does not carry anything, it does not remain foul-smelling or fragrant – it is what it is. It soon regains its attribute less, natural condition, its unsullied state.

In the same way, we should retain our unsullied state of attribute less purity, because purity is not an attribute of the Atman. The Atman is ever pure. Any attribute is lessening its pristine glorious state, as all coming down from that supreme transcemdental level, any attribute makes it lesser than what it is. Therefore, you should ever be in your pristine state.

Moving through this world of the three Gunas, this world of Daivi and Asurik, this world of varied moods of nature, and to retain one' pristine state of pure divinity is possible only if we assiduously practice affirming our true nature, identifying in consciousness with the essential true nature and not slipping away from that central position and identify with anything other than our pristine, ever-pure Nitya-Shuddha Swarupa. If that is practiced, always identifying with out eternal real Self and reject-

**The more you try guess, the less you are at rest**

ing the pull of Maya, resisting all attempts, rejecting all downward pulls, ever keeping ourselves uplifted, then we can live in this world untouched by this world, live in this world, but in the state of pure divinity. That is the only way. There is no other way. All other ways ultimately imply the same way.

Saying that we do not want this world, that nothing belongs to us, that we are children of God, and therefore we are divine – that is putting it in another way, in a relative manner. But it implies the same thing. If we are children of God, we cannot be anything other than divine. Either it is through identify, or it is through relationship; but the implication is the same, the result is the same. To know yourself as pure unsullied divinity, that is the way to overcome the world, to nullify all other influences that are trying to affect or modify our consciousness. This should be the attempt of the true Sadhaka of the true Bhakta, of the true Vedantin.

Just as in the slime on the ground of a lake or a pond, a lotus has its origin and the water of the pond is some times pure and sometimes impure with a lot of silt and rotten leaves. With the rain the muddy water runs into the pond from all sides, and the pond becomes reddish like coffee or cocoa. Nevertheless, in the midst of all that the lotus retains its beauty and its purity, it is not affected by the water. If flourishes coming out from the slime, its origin, it comes up and breaking the surface of the pond, it runs its face towards the light of the sun. When the sun sets, the lotus also closes. It says, "Not ! I am open only to the light of the sun, I am not open to darkness". That is the behavior of the lotus. Therefore, it is said many a times that you must live in this world like a lotus leaf in water – 'padma patramivambhsi" – untouched, unaffected. That is the Anasakti Yoga of the Srimad Bhagavad Gita. Being here, but being centered there. Being involved in activity here and doing Karma, yet being connected only there, inwardly connected with the Divine. That is the Gita. Yogastha kuru karmani – inside ever be in a state of Yoga, in spiri-

**Where wisdom is called for, forece is of little use**

tual connection with the divine, and go on with your destined activity. The teaching is to be a Nirmama, Nirlipta, Asangi, Shubha – Ashubha Parityagi.

In the latter half of the 12th Chapter of the Srimad Bhagavad Gita, the Lord tells us in a very simple and unmistakable manner His view of one whom He regards as His true devotee, what is His concept of a Bhakta who is dear to Him. There was a very devout Krishna Bhakta, a scholar and an academician who was teaching in a college, called Professor Gangasharan Sheel. He has translated these significant verses form the latter half of the 12th Chapter into sweet beautiful Hindi verses which are easy to sing.

Aise hain Bhakta mujhe pyare, batla diya Krishna Murarine,
Gita dwara amrit sabko, pilva diya Krishna Murari ne.
Ho dwesh rahit sab jivan mein, ho maitra karun nirman nirham,
Sukha dukha mein sama our kshamasheel,batla diya Krishna Murarine.

Santushta sada dhyani yogi, mana indriyajit dridha nishchaya ho,
Mujhme arpit ho mana buddhi, batla diya Krishna Murarine.
Jis se janata udvigna na ho, janata se jo udvigna na ho,
Ho harsha rosha bhaya mukta sadaa,
batla diya Krishna Murari ne.
Anapeksha, daksha, shuchi, udaasin,
ho vyatha-heen nirdvandva sadaa,
Ho sarvaarambha parityagi, batla diya Krishna Murari ne.
Sukh mein na harsha, duhkha mein na dvesh, nahin shoka, na ho iccha koyi,
Shubha ashubha karmaka phal tyagi,
batla diya Krishna Murari ne.

Sama shatru mitra, apamaan, maan, sheetoshna duhkha sukha mein sama ho,

**Peace is hard to find because it is under your nose**

Ho anaasakta saba vishayon mein, batla diya Krishna Murari ne.
Ninda stuti mein ho sama, mauni, santushta, mile jo kuch usme,
Dridha mati ho, griha mamata tyagi, batla diya Krishna Murari ne.
Shraddhayut is dharmamrit ko, jo jana matpar ho paan kare,
Ati hi priya hein ve Bhakta mujhe, batla diya Krishna Murari ne.

These verses tell us about the state of Antah-Samata. Antah-Samata means an interior state in which you refuse to allow things outside to have an impact upon you and influence you. It means to refuse to be influenced, to remain untouched. Thus all Sadhanas are in order to bring firmly established in your favourite deity so that your consciousness does not move from that centre. In Vedanta, it is Svarupavastha, being firmly established in one's true nature. Both mean the same thing. He is within us as our very own Self.

This is therefore my sharing today, Friday the 16th of August, 1991 during late afternoon Maitri Satsanga in this Ashram near the Ganga. I am very happy to be here, happy to have released the Card "Sharanagta deenarta paritrana parayane, sarvasyarti hare Devi Narayani Namosture' and the second Edition of 'Light Fountain'. These publications have been made possible by the funds raised and donated by the lady Satsangis.

I am also very happy to have been able to listen to your singing of prayers and Hanuman Chalisa and have some sharing with you about what our ancestors have given as our heritage. They have handed down the message from generation to generation through an unbroken succession of Guru and disciple, master and pupil, saint and seeker of how one should be Nirlipta, unaffected by the creations of Prakriti by always being centred in one's own uncreated Nitya, Anad, Ananta Shashwat Svarupa or being centered in that Supreme Reality which is the beinningless and endless, trascendental supremely divine Reality.

Thank you. God bless you.

✶

**You cannot make a fol of the one who keeps cool**

# "MAHAMAHOPADYAYA" MANNARGUDI BRAHMASRI RAJU SASTRIGAL.

(A GREAT SANSKRIT SCHOVLER AND ADVAITHIC VEDANTIN IN THE LINEAGE OF SRIMAN APPAYYA DIKSHITAR).

**- Sivananda Muthuraman**

Myself feel very much blessed and fortunate enough to write this brief life history of a great Advaithic and Saivaite Mahan Brahmasri Mannargudi Raju Sastrigal, 9th in the lineage of Sriman Appayya Dikshitar heriditory, who earned in his life time various titles such as MAHAMAHOPADYAYA, PERIAVAL, ADVAITHIC VEDANTIN.

**BIRTH:**

Born to an orthodox pious great Saivite couple Sri Margasahaya Venkata Subrahmanya Dikshitar, affectionately called Appa Dikshitar, and his Dharma Pathni Smt Sundari Ammal in the year 1815, at the Mukti Sthal Thiruvarur in the State of Tamil Nadu where the Sangita Mumoorthis took birth. Adayapalam (the birth place of Sriman Appayya Dikshitar) is the great grandfathers' purvika sthalam. His family deity is Sri Marakatha Valli sametha Sri Marga Sahayar, whose temple was constructed in the Adayapalam by Sriman Appayya Dikshitar on his own source of

**Maragathavalli sahacharamamara tharum Kamapi**
**soolabha maana mathaam**
**Margasihayabhikya kuladeivatha Masrayami sooramukyam.**

**GURUKULA VEDA STUDIES:**

He learnt Sama Veda including lahanyas in detail from his grand-father Sri Thiagaraja Dikshitar, and Kavya Natakas from his father. At the age of fifteen became a famous exponent in the Sanskrit language and composed lot of sanskrit poems. Also learnt Tharka and vyakarana Sastras from Sri Gopala Chariar in Mannargudi where his maternal uncle stayed. Learnt Vedanta lessons from Sri Narayana Saraswathi, Mimamsa

**If you allow things to surprise you, you will get easily confused**

from Kumbakonam Sri Raghunatha Sastrigal, and his name was wide spread in the erstwhile State of Madras (composite State consisting of Tamil Nadu, whole of Andhra Pradesh, part of Karnataka and part of Maharashtra)for his Sanskrit Pandithya and intelligence in winning Vidvat Sadas Competitions with reputed Sanskrit Pundits. His Guru praised him that this birth is in continuation of his previous birth in which he earned wisdom in Sanskrit knowledge as is explained by Lord Krishna in the Bhagavad Gita, which everyone knows.

**ESTABLISHED VEDA PATASALA IN MANNARGUDI:**

At the age of 24 he became well versed in all the Sastras. By seeing his pandithyam, the local people of Mannargudi arranged a residence to lead his grahasthasrama life and to run Veda Patasala to train brahmacharies. Gradually knowing his Pandithyam and indepth knowledge in the Vedas and Sastras, more and more Pundits and even Sanyasis attended his Veda Patasala and some vidyarthis became his disciple. Moreover his Guru advised him to teach to the Vidyarthis what ever knowledge he obtained through the study of Vedas, Sastras, Itihasa Puranas, and Guru's upadesas etc., and to do it as a great social service.

**RECOGNITION OF HIS GREAT SOCIAL SERVICE:**

The students, Brahmacharies, and Saints who attended his Veda Patasala were much benefited and became later as learned Pundits, and found very useful in their spiritual life. By seeing the large number of students and Sanyasis arriving from neighboring States, the local people voluntarily came forward in offering free food and accommodation as they were all Landlords. Surprisingly, Queen Victoria Maharani in celebration of her silver jubilee to the throne in the year 1887 (Birth year of GURUDEV Swami Sivananda Saraswathi Maharaj), his name was selected by the British Government and the Queen Victoria Maharani to award him the title of 'MAHAMAHOPADYAYA' and to present suitable Sanman in a largely attended public function.

**If I wish to advocate peace, do I have to about and scream?**

Maharani ordered Lt Governor of Delhi to do all preliminary arrangements for the award function. The invitation was sent to Brahmasri Raju Sastrigal. But he was not inclined to travel to attend the function and to receive the award since he is a Grahastha doing the ordained daily ablutions like Nitaya Karma Anushtana, Agnihothra and certain other religious restrictions which he cannot deviate, being a strict follower of Hindu Sanathana Dharnma. This was informed to Maharani. Subsequently Maharani ordered the Lt Governor of Delhi to present the Award and suitable sanman direct to him at his living place Mannargudi. He, in turn, passed order to the then Thanjavur Collector to go to his place and to honour him with the Award and Sanman, as ordered by the Queen. Such was the unshakable faith in Hinduism and a strict follower in the principles of Hinduism. He never failed to continue his forefathers' duties of doing Dharma and felt it as his prime responsibility as a Hindu-born, following from generation to generations in his family hereditary.

**PERFECT FOLLOWER OF HINDU SANATANA DHARMA:**

He has vowed and kept main objective of doing VIDYA DHANAM by spreading his learned vidya to scores of people. He daily gets up at 3 am and take bath in the sacred Cauvery River or Gopinathar Tank , followed by his student disciples who includes Sanyasis also. After the sacred bath he walks back with Theertha Patra chanting Veda Mantras to the Veda Patasala through the streets. By hearing this sound, the house holders also get up in the Brahma Muhurtha time and start their day's work. Gurudev Swamy Sivananda Saraswathi Maharaj also used to do the same thing by repeating "SIVOHAM" on the bank of sacred Ganges River to wake up the Brahmacharies, Sadhaks, and devotees. The devotees thought that he has all the attributes of Sage Vasishta Maharishi and Sage Vamadeva Maharishi. After reaching the Veda Patasala, he does his daily ablutions like Sandyavandana owpasana, Nitya Agnihotra, Siva Puja, Vaisvadeyam etc.

**(To be continued)**

**Having obtained which no other gain is considered as greater, remaining in which one is not shaken evern by the heaviest of afflictions**

**Sepak the truth at all cost, Speak a little, Speak sweetly**

# ఉత్సవాలు - ప్రయోజనాలు

- ధర్మవీర

అంధ్రదేశంలో భిన్న ప్రాంతాలలో ఆషాఢ, శ్రావణ మాసాలలో ఎన్నో ఉత్సవాలు జరిగాయి. ఆషాఢంలో బోనాలు తీశారు. ఇది సమిష్టిపండగ. బోనం (దీపం ఉన్న కుండ) ఒక ఇంటిలో చేసేదైనా పదిండ్లవారు కలిసి పోతురాజు ముందు నడుస్తుండగా, స్త్రీలు బోనం ఉకండ నెత్తిన ధరించి ఊరేగింపుగా వెళ్ళే పండుగ. డప్పులు కొట్టేవారు, బూరాలు - కొమ్ములు ఊదేవారు, అంగళ్లలో రకరకాల పదార్థాలు అమ్మేవారు, విచిత్ర వేషధారణతో చిందులు త్రొక్కేవారు. వీరంగాలు వేసేవారు ఒక్కరేమిటి వందల వేలమంది ఆషాఢం బోనాలలో పాల్గొన్నారు.

నిజానికి ఇది శక్తి ఉపాసన, ఆదిశక్తి - పరాశక్తి - జగజ్జనని - లోకపావని - లలితా - త్రిపురసుందరి ఏ పేరుతో పిలిస్తేనేమి ఆయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ. ఆ మలగన్న (పర్వతం గన్న) అమ్మ. అన్నీ అమ్మవారి పేరిట జరిగేవే.

వీథుల్లో, నాలుగైదు వీథుల్లో ఖండల్లో, మండలాల్లో, మండలాల్లో, నగర - పట్టణ కేంద్రాల్లో జిల్లా కేంద్రాల్లో అంతటా ఈ బోనాలు నిర్వహించారు. మహా కోలాహలంగా బోనాలు ముగిశాయి. “అమ్మో బైలెల్లినాదే” అంటూ రికార్డులు మ్రోగాయి. చెవుల తుప్పు డుల్లిపోయింది.

కాని ఈ పండుగ ఆర్భాటాలమధ్య ఆత్మీయత వెల్లివిరియాలి. కత్తిసాము, కట్టెసాము, శారీరక విన్యాసాలు క్రమశిక్షణతో యువత ప్రదర్శించాలి. ఏవైనా పోటీలు నిర్వహిస్తే అందులో కూడా ఉత్సాహం, ఉత్సవ వాతావరణం నెలకొనాలి. క్రమశిక్షణ శాంతియుత వాతావరణంలో అన్నీ జరగాలి. ఉత్సవ సందర్శకులను నిర్వాహకులు సాదరంగా కూచోబెట్టాలి. తినుబండారాలు అమ్మేవారు, కల్తీ చేయకుండా ఆరోగ్యం మీద దృష్టి పెట్టి వితరణ చేయాలి. పోషకులు వదాన్యులు యోగ్యులకే తమ విరాళాలను అందజేయాలి. సమాజంలోని వ్యక్తుల మధ్య సంఘటిత శక్తి నిర్మాణం కావాలి.

**మనకు అవసరాలు గుర్తున్నట్లుగా సామర్థ్యాలు గుర్తుండవు**

కాని, వీటికి మారుగా స్పర్ధలు, కుల, వైషమ్యాలు, పెత్తనాల పోరాటాలు, రికార్డుల హోరు, బూతుపాటలు , మద్యమాంసాల స్వైరవిహారాలు నిర్మాణమైతే జాతి ఎటు పోతుందని ప్రశ్నించుకోవాల్సి వస్తుంది.

ఇదేవిధంగా శ్రావణంలో వరలక్ష్మీవ్రతాలు జరిగాయి. జన్మాష్టమి (శ్రీకృష్ణజయంతి) సందర్భంగా బాలగోకులంలో కూడా ఉపన్యాసాలు ఆర్భాటాలుండరాదు. వరలక్ష్మీ వ్రతంలో పట్టుచీరల తళుకుల ప్రదర్శన కనిపించరాదు. రెండూ సామూహికంగా జరుపుకొనే సమష్టి సామాజికోత్సవాలే.

ఆషాఢబోనాలు శక్తి ప్రదర్శకాలు. అందులో కొన్ని అనుకోని సంఘటనలు జరిగే అవకాశముంది. వాటిని నియంత్రించుకోవాల్సిన అవసరం ఉంది. బాలగోకులంలో కూడా ఉపన్యాసాల ఆర్భాటాలుండరాదు. వరలక్ష్మివ్రతంలో పట్టుచీరల తళుకుల ప్రదర్శన కనిపించరాదు. రెండూ సామూహికంగా జరుపుకొనే సమష్టి సామాజికోత్సవాలే.

ఈ ఉత్సవాలలో "తంతు" (ఆచారం)ను మించిన తత్త్వం జనులకందాలి. ఈ విషయం బాగా పరిశీలించాలి. ప్రతి ఉత్సవ వేదికకు ఒక సలహామండలి ఉండాలి. ఇది మార్గనిర్దేశం చేయాలి. ఈ నిర్దేశాలు అన్ని వేదికలకు – అన్ని ఉత్సవాలకు సామూహికంగా ఉండాలి. ఈ సంపాదకీయం వ్రాసేనాటికి దేశమంతటా శ్రీగణేశ నవరాత్రి ఉత్సవాలు ముగింపులో ఉన్నాయి.

**"ప్రాతఃస్మరామి గణనాథమనాథ బంధుం .. " "ఓ బొజ్జ గణప్య... " "ఎలుక గుఱ్ఱము మీద ..." "లడ్డూ జిలేబా హల్వాలె ... " "కుడుములర్పించు పిల్ల భక్తులకు నెల్ల..." "తొండము నేక దంతమును..." "ధర గణపతి గణపతి .." "శుక్లాంబరధరం.." "అగజానన పద్మార్కం..." "అజం నిర్వికల్పం నిరాకార మేకం.." "తొలుతన విఘ్నమస్తు..." "తలచితి నే గణపతి ..." "అటుకులు కొబ్బరి పలుకులు..."**

ఇలా ఎన్నో పద్యాలపై, శ్లోకాలపై బాలబాలికలకు కంఠస్థ పోటీలు నిర్వహించరా ! కోలాటాలు, భజనలు ఆడరా – పాడారా ! హరికథలు, బుఱ్ఱకథలు చెప్పించారా ! పురాణ ప్రవచనాలు చేయించారా ! భక్తి – సాంస్కృతిక మూల్యాలతో ఉన్న నాటకాలు ప్రదర్శించారా! సాహిత్య రూపకాలు ప్రదర్శించారా ! చిత్రలేఖనం, శిల్పం, సంగీత నృత్యాలను ప్రోత్సహించారా! సృజనాత్మక శక్తులను వెలికితీసే ప్రయత్నాలు చేశారా ! ఇన్ని ప్రశ్నలు సంధించుకొని ఉత్సవ నిర్వాహకులు ప్రయోజనాన్ని సాధించే గమ్యంవైపుగా ముమ్మందు అడుగులు వేస్తారని ఆశిద్దాం.

✶

ఆనందం వస్తువులలో ఉండదు - మనసులో ఉంటుంది

# దైవ ప్రార్థన

**(మహర్షి సద్గురు మలయాళస్వామి వారి వచనానికి సంగ్రహంగా గేయానుకృతి)**

ఈశ ! దేవా ! శ్రీదయాళూ !
ఎల్ల వేళల నాదుచిత్తము
నీ పాద పద్మాల నిలువగ
అచంచలమగు భక్తినిమ్మా !

నిద్ర లేచి పరుండు వరకును
ఎవరి కపకారమ్ము చేయని
పరులకుపకారమ్ము చేసెడు
బుద్ధినిమ్ము దయానిధీ !

నిర్మలాత్మా ! ఎపుడు మనసున
దుష్టభావము విషయ వాసన
మోహవృత్తియు రానియట్టుల
దయతో నను చూడు దేవా !

భక్తిజ్ఞాన విరాగ బీజాల్
నాలో మొలచునట్లు చేయుము
నిన్ను చేర ఈ జన్మముననే
శక్తినిమ్ము మహానుభావా !

దేవదేవా ! దీనరక్షక !
నీవె నాకిక దిక్కు సామీ !
నేను నిన్నే ఆశ్రయించితి
వినతి వినుమా ! దరిని జేర్చుకొ !

నేనసత్తున నంటిగావున
నన్ను సత్తున కీవు గొనిపో
నే తమస్సున నుంటి గావున
నను ఉషస్సున కీవు గొనిపో

పాపనాశక పాహిమాం !
భ్రాంతి దూరక రక్షమాం !
భక్తవత్సల పాహిమా !
ప్రజాపాలక రక్షమాం !

**ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః**

✶

**మన ప్రవర్తనలో పరివర్తన రావాలంటే మన గుణాలలో పరివర్తన రావాలి**

**ముఖస్తుతి నచ్చే వారికి ఉత్తుత్తి మాటలతోనే కడుపు నిండుతుంది**

# వ్యాస పూర్ణిమ మహోత్సవము

**(స్వామి శివానంద లైబ్రరి, కాచిగూడ, హైదరాబాద్)**

వ్యాసపూర్ణిమ మహోత్సవము ఎంతో నిరాడంబరంగ 16-7-2019 నాడు స్వామి శివానంద లైబ్రరిలో నిర్వహించుకోవటం జరిగినది. శ్రీ ఆర్‌విజి కృష్ణమూర్తి గారు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగ విచ్చేసి శ్రీ పి. సుధాకరశర్మగారు 'అఖండ గురు తత్త్వము' అను అంశంపై ప్రవచించి శ్రోతలను ఎంతో ఆకట్టుకున్నారు. వీరు వి-6 టి.వి. ఛానెల్‌లో హెడ్ ఆఫ్ ప్రోగ్రామ్ డిపార్టుమెంటర్‌గా వ్యవహరిస్తున్నారు.

శ్రీ సుధాకరశర్మగారు 'అఖండ గురుతత్త్వము' గూర్చి ప్రసంగిస్తూ, జ్ఞానాన్ని పొందుటకు, గురువు యొక్క అవసరం గూర్చి నొక్కి చెప్పారు. భగవత్ సృష్టిలోని ప్రాణులు మనుష్య జన్మ పొందటం, మోక్షము పొందాలనే ఇచ్ఛ కల్గి ఉండటం. మహా పురుషుల సత్సంగత్వము లభించటం చాలా దుర్లభమని చెప్పారు.

జ్ఞానబోధ చేయటానికి కృతయుగంలో దక్షిణామూర్తిగా, త్రేతాయుగంలో దత్తాత్రేయులుగా, ద్వాపరయుగంలో బాదరాయుణుడుగా, కలియుగంలో ఆదిశంకరాచార్యులుగా భగవంతుడు అవతరించారన్నారు.

వేదాలలో నిక్షిప్తమైన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని సామాన్యులు సులభంగ గ్రహించటానికి బారాయణ ఋషి బ్రహ్మసూత్రాలను రచించారని, మొత్తం 555 బ్రహ్మసూత్రాలలో మొదటి నాలుగు చాలా ముఖ్యమైనవి శ్రీ శర్మగారు చెప్పారు.

ప్రస్థాన త్రయానికి సుదీర్ఘమైన భాష్యాన్ని రచించిన ఆదిశంకరాచార్యుల వారి కృప మనందరి మీద ఉండాలని శ్రీ శర్మగారు ఆశించారు.

మనకున్న 108 ఉపనిషత్తులలో, కనీసం మాండ్యుకోపనిషత్ నొక్కదానిని అధ్యయనం చేసిన మనకు సంపూర్ణమైన వేద విజ్ఞానము లభిస్తుందని వారు చెప్పారు.

ఆధ్యాత్మిక విద్యను పొందటానికి, చిత్తవృత్తి నిరోధం ఎంతో అవసరమని, దీని సాధనకి అష్టాంగ యోగం ఎంతో అవసరమని వారు నుడివారు.

గురువు యొక్క మహిమను నొక్కి చెప్తూ మహాభారతంలోని గురువుపైన దౌమ్యుడు ఉద్ధాలక ఆరుణి అనబడే తన శిష్యునకు జ్ఞానాన్ని అందించిన విషయాన్ని వివరించారు.

**అసూయగల హృదయం అశాంతికి నిలయం**

యోగ అనే శబ్దం 'యుంజ్' అనే ధాతువు నుండి వచ్చినదని, యోగమనగా జీవాత్మ–పరమాత్మ కలయకయని శ్రీ శర్మగారు తెలియజేశారు.

హిమాలయంలో ఉండే యోగ పురుషులకు ద్వైతం, అద్వైతం అనే భావన ఉండదని, అంతా అద్వైతమే (అనగా పరబ్రహ్మ స్వరూపంగా) భావిస్తారని శ్రీ శర్మగారు చెప్పారు.

సద్గురు స్వామి శివానంద ఆదిశంకరాచార్యలు స్థాపించిన దశ నామ్నాయ పద్ధతిలో, సరస్వతి సంప్రదాయంలో, సన్యాసం స్వీకరించి, అనేక గ్రంథాలు వ్రాసి ఆత్మజ్ఞానాన్ని వితరణ చేశారని వారు చెప్పారు.

శ్రీ శర్మగారి ప్రవచనంకు ముందుగా శ్రీ టి. కొండల్‌రావు గారు తమ ఉపన్యాసంలో సద్గురు స్వామి శివానంద తమ స్థాపించిన దివ్యజీవన సంఘం ద్వారా ప్రేమతో సేవ చేయటమని, బోధించారని, వారు వ్రాసిన అనేక గ్రంథాల ద్వారా ఎంతో మంది శిష్యులకు జ్ఞానబోధని చేశారన్నారు. లైబ్రెరి కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీ చెరుకూరి సిద్ధయ్యగారు, రాధాస్వామి శబ్ధాలను కొన్ని గానం చేశారు.

సభాధ్యక్షులు శ్రీ ఆర్.వి.జి. కృష్ణమూర్తి గారు తమ మలిపలుకులతో సుధాకరశర్మ గారు ఎంతో జ్ఞానసంపన్నులని, వారి ద్వారా మనందరం మరిన్ని విషయాలను తెలుసుకోవాలని నొక్కి చెప్పారు.

రెండవ కార్యక్రమంగా, సత్సంగ్‌లో భాగంగా, ఆచార్య రమేష్ యోగ గురూజి నిర్వహణలో సహజ ఆనంద యోగ (సే) శిబిరం జరిగింది. దానికి ఆచార్య శ్రీ నివాస యోగ గురూజి అధ్యక్షత వహించగా ఆచార్య చంద్రారెడ్డి యోగ గురూజి ముఖ్య అతిథిగా విచ్చేశారు. వారు 'సప్తర్షియోగ' సంస్థను నెలకొల్పి యోగ ప్రచారముకావించి ఎంతో మంది శిష్యులకు తర్ఫీదునిస్తున్నారు. తమ సందేశంలో శ్రీ చంద్రారెడ్డి గారు జీవితానందం పొందటానికి సత్సంగ్ పెంతో తోడ్పడుతుందని, సాధకులు ఎక్కువగా సత్సంగ్‌లలో పాల్గొనాలని, దానివల్లఋష్ట్ర అనుభవజ్ఞులైన సాధుసత్పురుషుల ఆలోచనలకు గ్రహించటమేకాక, ఆధ్యాత్మిక పథంలో ముందుకు సాగటానికి తమదైన మార్గాన్ని ఎంచుకోగలరని చెప్పారు.

ఆచార్య చంద్రారెడ్డి యోగ గురూజి గారి ప్రసంగం ముందు చిరంజీవులు నాగరాజ్ మరియు అనిత కావించిన యోగ ప్రదర్శన సభికులను ఆకట్టుకోగా, చిరంజీవులు రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి యోగ పోటీలలో పాల్గొని విజేతలు కావాలని అందరూ ఆకాంక్షించారు.

ఆచార్య శ్రీనివాస గురూజి తమ అధ్యక్షోపన్యాసంలో సద్గురువులు తమ శిష్యులకు అంతటా విస్తరించిన పరబ్రహ్మ చైతన్యం అందరిలో ఉందని, ఆ సత్యాన్ని తెలుసుకొని

**ఔన్నత్యం సంపదవల్ల కాదు, సద్గుణాల వల్ల వస్తుంది**

సత్యవంతంగా ఉండాలని, ఆత్మ సంతృప్తితో జీవించాలని బోధిస్తారని చెప్పారు. ఆనందం కొరకు వెదికితే దొరికేకాదని, మనం అందరం ఆనంద స్వరూపులమని గమనించాలని వారు చెప్పారు. అలజడి, ఆందోళనలతో ఉన్నంతసేపు ఆనందమునకు దూరంగా ఉన్నట్లేయని వారు అన్నారు. మనమందరం చేస్తున్న పనిని యిష్టంగానే సత్సంగ్ చేయాలని వారు సూచించారు.

'అహం బ్రహ్మాస్మి' యనే స్ఫురణతో జీవితాన్ని కొనసాగించాలని, ఇలాంటి జ్ఞానాన్ని అందించే వారే సద్గురువులని శ్రీ శ్రీనివాస గురూజి చెప్పారు.

యోగ గురువులుగా ఉత్తీర్ణత పొందిన వారిని సముచిత రీతితో సత్కరించారు. వారు తమ తమ గురువులను భక్తి, శ్రద్ధలతో సత్కరించుకొన్నారు.

ముగింపులో ఆచార్య రమేష్ యోగ గురూజి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన కొరకు గురువు ద్వారా పొందిన జ్ఞానాన్ని అనునిత్యం అన్వయించుకోవాలని, సత్సంగ్ ద్వారా ఆత్మ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. 'వ్యాసపూర్ణిమ' మహోత్సవ కార్యక్రమాన్ని ఎంతో చాకచక్యంతో నిర్వహించిన శ్రీ ఎం. అర్విండ్ కుమార్ గారిని అభినందించారు.

## శ్రీ శివానందాశ్రమం ఆశ్రమ వార్తలు

### ✶ వ్యాస పూర్ణిమ మహోత్సవము

వ్యాసపూర్ణిమ మహోత్సవము సందర్భంగా డా॥ రాజేశ్వరి సుబ్రహ్మణ్యం గారి ఆధ్వర్యంలో భక్తి గీతాల కార్యక్రమం జరిగింది. తదుపరి పాదుకా పూజను నిర్వహించి, తీర్థప్రసాదములు అందజేశారు.

### ✶ శ్రవణా నక్షత్ర సందర్భంగా శ్రీ యోగ బాలాజీ శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణం

ప్రతి నెలా జరిగే విధంగానే ఆగష్టు మాసంలో శ్రీ శ్రవణా నక్షత్ర సందర్భంగా, శ్రీ శివానందాశ్రమంలోని శ్రీ యోగ బాలాజీ ఆలయంలో కల్యాణోత్సవం జరుగుతుంది. భక్తులందరు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించగలరని ఆశ్రమం ఆహ్వానిస్తున్నది.

### ✶ ప్రతి మంగళవారం భక్తి గీతాల శిక్షణ

శ్రీ శివానందాశ్రమంలో ప్రతి మంగళవారం సాయం 5 గం. నుండి 6.30 వరకు డా॥ రాజేశ్వరి సుబ్రహ్మణ్యం గారి ఆధ్వర్యంలో భక్తి గీతాల గాన శిక్షణ కార్యక్రమముంటుంది. ఆసక్తిగల వారిని ఆహ్వానిస్తున్నాం.

### ✶ గీతాపారాయణం

నెలలో ప్రతి నాల్గవ శనివారం సాయంకాలం సామూహిక భగవద్గీత పారాయణం జరుగుతుంది. పారాయణానంతరం స్వామీజీ ప్రసంగం యథావిధిగా ఉంటుంది.

**కల్లాకపటం లేని నవ్వే ఉత్తమ ఔషధం**

ఈ మాస విశేష భారతి

శ్రీ వికారి ఆషాఢ అమావాస్య నుండి
భాద్రపద శుక్ల పాడ్యమి వరకు

# ఆగష్టు 2019

02-08-2019 శ్రావణ శు॥ పాడ్యమి, శుక్ర, తులసీదాస్ జయంతి

03-08-2019 శ్రావణ శు॥ తదియ, శని, ఆశ్లేషకార్తె

03-08-2019 శ్రావణ శు॥ పంచమి నాగపంచమి

09-08-2019 శ్రావణ శు॥ నవమి, శుక్ర, వరలక్ష్మీవ్రతం

15-08-2019 శ్రావణ పూర్ణిమ, రక్షాబంధన్ స్వాతంత్ర్యదినోత్సవం, యోగి అరవిందుల జయంతి

23-08-2019 శ్రావణ బ॥ అష్టమి, శుక్ర, టంగుటూరి ప్రకాశం జయంతి

23-08-2019 శ్రావణ బ॥ అష్టమి, శ్రీకృష్ణాష్టమి, శ్రీకృష్ణ జయంతి

31-08-2019 భాద్రపద శుక్ల పాడ్యమి, శని, పుబ్బాకార్తె

## సూక్తులు

1. ఉడతను పెంచాను పారిపోయింది ; చిలుకను పెంచాను పారిపోయింది. మొక్కను పెంచాను, ప్రస్తుతం అవి రెండు వచ్చి చేరాయి.

   – అబ్దుల్ కలాం

2. ఒక నీటి బిందువు ధ్యానిస్తే సముద్రమవుతుంది. ఒక వృక్షం ధ్యానిస్తే అడవిగా మారిపోతుంది. ఒక కిరణం ధ్యానిస్తే అది సూర్యుడే అవుతుంది.

   – స్వామి హంసానంద


3. ఆతను తెలుసుకొంటే అన్నీ తెలుసుకొన్నట్లే

   – స్వామి కృష్ణానంద

**Printed and Published by G. SUDHIR KUMAR on behalf of A.P. DIVINE LIFE SOCIETY, Printed at Natural Gray Offset Press, # 10-2-11/1, Opp. IDBI Quarters, I.T. Towers Road, AC Guards, Hyderabad - 500004, Published at A.P. DIVINE LIFE SOCIETY SIVANANDA ASHRAM 6-1-110, Padmaraonagar,** Secunderabad - 500 025 **Editor Acharya Kasireddy Venkat Reddy.**
Tel : 040-27503274

**వాడిన మాట, విసిరిన రాయి తిరిగి రావు**

**వేమన వేదాంతం**



# ఆత్మరహస్యం తెలుసుకో !

**ఆ.వె॥ కట్టెయందు నిప్పుగానని చంద మీ**
**తనువు నందు నాత్మదగిలియుండు**
**మఱుగు తెలిసి పిదప మార్కొనవలెనయా!**
**విశ్వదాభిరామ వినురవేమ ! (వే. ప : 92)**

**అర్థం :** కట్టె + అందు = కట్టెలో; నిప్పు+కానని చందము=నిప్పు కనిపించని విధంగా, ఈ తనువుల్ + అందున్ = ఈ శరీరంతో; ఆత్మ = ఆత్మ; తగిలి + ఉండు = తగుల్కొని ఉంటుంది; మఱుగు తెలిసి = రహస్యం గ్రహించి; పిదప = ఈ తర్వాత; మార్కొనవలెను + అయా! = ఆర్యులైనమీరు గ్రహించవలసి ఉంటుంది.

**భావం :** కట్టెలో నిప్పుంటుంది; కాని అది కనిపించదు. అదేవిధంగా ఈ శరీరంలో ఆత్మ ఉంటుంది. ఈ రహస్యం తెలుసుకొని అన్వేషించి ఆత్మను (తత్త్వాన్ని) గుర్తించాలి.

**వ్యాఖ్య :** నేల, నీరు, నిప్పు, గాలి, గగనాలతో కూడిన పంచ భూతాత్మకమైన ప్రపంచం ఇది. ప్రాణమున్న ప్రతిశరీరంలో ఈ అయిదూ ఉంటాయి. వికాసానికి ఈ అయిదూ కావాలి. వీటన్నిటికి మూలమైనది కనిపించనిది ఆత్మ; ఆత్మే పరమాత్మ. కట్టెలోని నిప్పు ఎలా కనిపించదో ఆత్మకూడా అలాగే కనిపించదు. కట్టెను మథించాలి అంటే రాపిడి చేయాలి; ఆ రాపిడికి నిప్పు పుడుతుంది.

అదేవిధంగా మనిషి తపించాలి. దేవుణ్ణి చూడాలని మాటిమాటికి శిష్యుడు గురువుగారి నడుగుతున్నాడు. గురువు ఓ రోజు నదీస్నానంలో ఉన్నప్పుడు శిష్యుణ్ణి నీళ్లలో కొద్దిసేపు అణచిపెట్టాడు. తర్వాత లేవనెత్తి 'ఏమనిపించింది అని అడిగాడు. గాలి ఎంత త్వరగా పీలిస్తే అంత మంచిదనిపించింది అన్నాడు శిష్యుడు. ఆత్మ (పరమాత్మ) ను దర్శించాలంటే కూడా అంత తపన కావాలి. ఈ రహస్యం గ్రహించి గుర్తించాలంటున్నారు యోగి వేమన.

*- ఆచార్య కసిరెడ్డి*

*Date of Publication : 23.07.2019 - Posted pm 26, 27th*

**LICENCE NO. H/SD/ 517 /18-20 DT. 12.03.2018**

**RNI No. TELBIL/2002/08571**

**SIVANANDA BHARATHI (MONTHLY)**

## మంచి శ్లోకం

**ఔషధం - పథ్యం**

**శ్లో॥ పథ్యమౌషధే వాచ - క్రియతే యేన రోగిణా ।**
**ఆరోగ్య సిద్ధి ర్దృష్టాస్య - నాన్యానుష్ఠిత కర్మణా ॥ (వివేకచూడమణి)**

**భావం :** వ్యాధిగ్రస్థుడు తాను స్వయంగా ఔషధాన్ని సేవించి పథ్యం చేయాలి. అప్పుడు ఆరోగ్యం కలుగుతుంది. అలాగాక ఇతరులు ఔషధం తీసుకొని పథ్యం చేస్తే రోగి రోగం కుదురుతుందా ! కుదురదు.

## మంచి పద్యం

**సత్కథలు చదవండి !**

**క॥ పనులెన్ని కలిగి యున్నను**
**దినదినమున విద్యపెంపు ధీయుక్తుడవై**
**వినగోరుము సత్కథలను**
**కని విబుధులు సంతసించు గతిని కుమారా ! (కుమార శతకం)**

**భావం :** పనులుండనీ ; ఎన్నయినా ఉండనీ ; చేయాల్సిందే. కాని ప్రతిరోజూ జ్ఞానం పెంచుకోవాలి ; జ్ఞానయుక్తులు కావాలి. అందుకొరకు మంచి మంచి కథలను వినాలి ; విద్వాంసులు కూడా సంతోషించే విధంగా వ్యవహరించాలి.

**Book - Post (Printed Matter)**

**To**

______________________________

______________________________

______________________________

______________________________

***Printed and Published by***
***G. SUDHIR KUMAR on behalf of A.P. DIVINE LIFE SOCIETY,***
***Printed at Natural Gray Offset Press, # 10-2-11/1, Opp. IDBI Quarters,***
***I.T. Towers Road, AC Guards, Hyderabad - 500004,***
***Published at : A.P. DIVINE LIFE SOCIETY SIVANANDA ASHRAM***
***6-1-110, Padmaraonagar,*** Secunderabad - 500 025.
**Email : apdlssec@gmail.com, website : http://apdls.yolasite.com**
***Editor : Acharya Kasireddy Venkat Reddy.***
Tel : 040-27503274